ఈనాడు
జోగులాంబ గద్వాల

గురువారం 24 ఆగస్టు 2017 16 పేజీలు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



పంచాయతీల పురోగతి అరకొరే

మేజర్ పంచాయతీ శాంతినగర్‌లో.. కోయిలదిన్నె మార్గంలో పారిశుద్ధ్యం తీరు ఇలా..

- నాలుగేళ్లు పూర్తి అయినా మారని దుస్థితి
- మేజర్ పంచాయతీల్లోనూ పడకేసిన ప్రగతి
- ఉమ్మడి జిల్లాకు రూ.380 కోట్లు మంజూరు

పాలమూరు ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు 2013 జులై నెలాఖరులో గ్రామ పంచాయతీల ఎన్నికలు జిల్లాలో జరిగాయి. నాడు 64 మండలాల పరిధిలో 1,330 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటన్నింటికి ఎన్నికలను నిర్వహించారు. మహిళా రిజర్వేషన్ల పుణ్యమా అని 716 మంది మహిళలు, 614 మంది పురుషులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. వీరిలో 353 మంది నిరాక్షరాస్యులు కూడా ఉన్నారు. మిగతావారిలో చాలామంది ఉన్నత చదువులు చదివినవారు. విద్యావంతులు సర్పంచులుగా ఎన్నిక కావడంతో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని ప్రజలు భావించారు. మహిళా సర్పంచులు ఎక్కువమంది ఎన్నిక కావడంతో అవినీతికి అడ్డుకట్ట పడుతుందనీ సంబరపడ్డారు. గ్రామాభివృద్ధిపైనే వీరంతా దృష్టి కేంద్రీకరిస్తారని ఆశించినవారికి నిరాశే ఎదురయ్యింది.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 13, 14 ఆర్థికసంఘాల కింద పంచాయతీలకు వచ్చిన నిధులు ఇలా..

ఏడాది	13వ ఆ.సం.	14వ ఆ.సం.
2014-15	రూ. 84. 29 కోట్లు	----
2015-16	రూ. 12. 30 కోట్లు	రూ. 88. 20 కోట్లు
2016-17	------	రూ. 111. 74 కోట్లు
2017-18	------	రూ. 61. 30 కోట్లు
మొత్తం	రూ.96.59 కోట్లు	రూ.261.24 కోట్లు

పాలమూరు కథనం 3లో..

అసంతృప్తితో ఉన్నాం : సర్పంచిగా ఎన్నికైన తరవాత అనేక పనులు చేద్దామని అనుకున్నాం. నిధుల లేమితో చేయలేకపోతున్నాం. అందువల్ల తీవ్ర అసంతృప్తితోనే ఉన్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ నిధులను పంచాయతీలకు విడుదల చేయాలి. అందులో కేంద్రం నిధులు బాగానే ఉన్నా.. రాష్ట్ర నిధులు మాత్రం అరకొరగా ఉన్నాయి. రాష్ట్రంలో గ్రామీణ జనాభా 70 శాతం ఉంది. బడ్జెటులో మాత్రం తక్కువగా నిధులను కేటాయిస్తున్నారు. కనీసం 10 శాతం బడ్జెటునైనా కేటాయించాలి.

- పురుషోత్తంరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర కన్వీనర్



చేపా.. చేపా.. నీరేదీ?



నీళ్లు చేరక చేప విత్తనాన్ని వదలే అవకాశం లేని ఎల్కూరు చెరువు

తొలకరి సీజను మొదలై మూణ్నెల్లు గడుస్తున్నా వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో జిల్లాలో చెరువులకు నీళ్లు చేరలేదు. దీంతో చేపవిత్తనం సిద్ధంగా ఉన్నా వదల్లేని పరిస్థితి. మూడు జలాశయాలు, 10 చెరువుల్లో మాత్రమే నీళ్లు చేరాయి. భారీవర్షాలు రాకపోతే మిగతా చెరువులు, కుంటల్లో చేప విత్తనం విడవటం సాధ్యం కానట్టే. అన్ని జలాశయాలు, చెరువులు నిండి విత్తనం వదిలితే 10 వేల టన్నుల చేపలు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. చెరువులు, కుంటల్లో ఇపుడున్న పరిస్థితులకు సగం ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. ఫలితంగా జిల్లా మత్స్యకారులు దాదాపు రూ.15 కోట్ల విలువైన చేపల ఉత్పత్తిని కోల్పోయే పరిస్థితి ఉంది.

న్యూస్‌టుడే, గద్వాల కలెక్టరేట్

జిల్లాలో సాధారణ వర్షపాతానికి మించే వర్షాలు కురిసినా చెరువులు, కుంటలకు నీళ్లు చేరేలా భారీస్థాయిలో కురవకపోవడంతో జలాశయాలు, చెరువులు, కుంటల్లో చేప విత్తనాన్ని వదులుకొని వేసవిలో ఆ చేపలను అమ్ముకొని జీవనం సాగించే వేలాది మత్స్యకారులకు భారీనష్టం పొంచి ఉంది. జిల్లాలోని ఎనిమిది భారీ రిజర్వాయర్లు, 36 నోటిఫైడ్ చెరువులు, వందలాది కుంటల్లో ఈ ఏడాది కోటి నుంచి కోటిన్నర వరకు చేప విత్తనాన్ని వదలిలేలా ప్రణాళికను సిద్ధం చేశారు. అంతా సిద్ధంగా ఉన్నా.. వాతావరణ పరిస్థితి ఇందుకు భిన్నంగా మారింది. నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది జూన్ మొదటివారం నుంచే ప్రారంభం కావడంతో అన్ని వర్గాల్లో సంతోషం రేకెత్తింది. తీరా చూస్తే.. ఒక్కటి కూడా భారీవర్షాలు లేవు. కేవలం పొలాలు తడిచేలా ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. మెట్టపంటలకు మేలు జరిగేలా ఉన్నా, భారీ వర్షాల్లేక చెరువులు, కుంటలకు నీళ్లు చేరలేదు. దీనికితోడు జూరాల ప్రాజెక్టుకు పైనుంచి వరద ప్రవాహం కూడా పెద్దఎత్తున రాకపోవడంతో నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా జలాశయాలు, చెరువులు కుంటలకు నీళ్లు చేరలేదు. దీంతో జలాశయాల్లో చేప విత్తనాన్ని వదులుకొని, వేసవిలో వాటిని అమ్ముకోవడంపై ఆధారపడిన మత్స్యకారుల పరిస్థితి ఈ ఏడాది అగమ్యగోచరమే. సెప్టెంబరులోగా భారీవర్షాలు కురవకపోతే, జూరాలకు భారీ వరదలు రాకపోతే చేపల ఉత్పత్తి దాదాపు సగానికి పడిపోయి రూ.15 కోట్ల విలువైన 5 వేల టన్నుల చేపల ఉత్పత్తిని కోల్పోయే పరిస్థితి కనిపిస్తోంది. ఒకవేళ సెప్టెంబరులో చెరువులు, కుంటలకు నీళ్లు చేరేలా భారీ వర్షాలు కురిసినా చేప విత్తనాన్ని అక్టోబరులో వదిలితే రెండు నెలలపాటు చేపల పెరుగుదల కోల్పోక తప్పదు. అది కూడా నష్టమే అయినా తక్కువగా ఉంటుందని చెప్పవచ్చు.

భీమవరం నుంచి.. : గద్వాల జిల్లాకు దాదాపు కోటిన్నర చేపపిల్లలను అందించేందుకు భీమవరానికి చెందిన పాండురంగ విఠల్ టెండరు దక్కించుకున్నారు. చేప పిల్లలను రెండు పరిమాణాల్లో సరఫరా చేయాల్సి ఉంటుంది. 35 ఎం.ఎం. నుంచి 40 ఎం.ఎం. పొడవు వరకు పెరిగిన లక్ష చేప పిల్లలకు రూ.60 వేలు, 80 ఎం.ఎం,. నుంచి 100 ఎం.ఎం. వరకు పెరిగిన లక్ష చేపపిల్లలకు రూ.1.38 లక్షలు. మూడు రకాల చేపపిల్లలను సరఫరా చేయాల్సి ఉంటుంది. 50 శాతం కట్ల రకం, 25 శాతం రోహు, 25 శాతం ..మిగతా 3లో

హద్దు దాటిన వ్యసనం

6లో..

ఉద్యాన స్ఫూర్తి.. పర్యటక కీర్తి

8,9..

బంగారు బాతు

15లో..

పుష్కర సామగ్రికి మోక్షం

న్యూస్‌టుడే, ధరూర్

నడిగడ్డ ప్రాంతంలో కృష్ణా పుష్కరాలు పూర్తయి సరిగ్గా ఏడాది గడిచిపోయింది. గతేడాది ఆగస్టు 12న పుష్కరాలు మొదలై 24తో ముగిశాయి. అప్పట్లో పుష్కరాల ఘాట్ల వద్ద భక్తుల వసతి కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక గదులకు జోగులాంబ జిల్లాలో దాదాపు రూ.26 కోట్ల వరకు ఖర్చు చేశారు. పుష్కరాలు పూర్తయ్యాక తాత్కాలిక గదులను, స్నానపు గదులను ప్రభుత్వ పాఠశాలల్లో వినియోగించుకోవాలన్న సూచన మేరకు రేకులతో నిర్మించిన తాత్కాలిక మరుగుదొడ్లను పాఠశాలలకు చేరవేశారు. అయితే.. పాఠశాలల్లో ఇవి గత ఏడాదికాలంగా నిరుపయోగంగా పడున్నాయి. వాటిని పాఠశాలల్లో ఉపయోగించుకొనేలా అమర్చేందుకు తమ దగ్గర నిధుల్లేవంటూ ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు చేతులెత్తేయటం వల్ల ఇవి నిరుపయోగంగా మారాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరు ఇటీవల పాఠశాలలను తనిఖీ చేసినపుడు ఆయన దృష్టికి ఈ సమస్య వెళ్లింది. ఆ నిర్మాణాలను ఎందుకు వినియోగించుకోవటం లేదంటూ ఆరా తీశారు. నిధుల కొరత కారణంగా అమర్చలేకపోతున్నామని విద్యాశాఖ అధికారులు కలెక్టరు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన కలెక్టరు తన అత్యవసర నిధుల నుంచి జిల్లా మొత్తం పుష్కర సామగ్రి ఏయే పాఠశాలల్కైతే పంపారో వాటన్నింటికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనివల్ల సంవత్సరకాలంగా వృథాగా పడున్న పుష్కర పారిశుధ్య సామగ్రి తిరిగి వినియోగంలోకి వచ్చే మార్గం సుగమం అయింది.

ఆగస్టు నెలాఖరులోపు : నిర్మాణపనులు సైతం ఆలస్యం కాకుండా ఆయా పాఠశాలల ఎస్‌ఎంసీల ద్వారా లేదా గ్రామ ప్రజాప్రతినిధుల ద్వారా లేకపోతే స్వయంగా పాఠశాలల హెచ్‌ఎంల ద్వారా పనులు చేయించి వచ్చిన నిధులు ఖర్చు చేసి పుష్కర సామగ్రిని వినియోగంలోకి తేవాలని విద్యాశాఖ ఆయా మండలాల ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు నెలాఖరులోపు అన్ని పాఠశాలల్లో వీటిని అమర్చి విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంలకు ఆదేశాలు ఇచ్చామని డీఈవో వేణుగోపాల్ తెలిపారు.



ధరూరు : మార్లబీడు ఉన్నత పాఠశాలలో అమర్చిన పుష్కర టాయిలెట్లు

245 పాఠశాలల్లో : జోగులాంబ జిల్లాలో మొత్తం 461 పాఠశాలలు ఉండగా.. పుష్కర మరుగుదొడ్లను 245 పాఠశాలలకు అప్పట్లో అందజేశారు. వాటన్నింటిని తక్షణం అమర్చటం కోసం జిల్లావ్యాప్తంగా రూ.25.73 లక్షల నిధులు కలెక్టరు మంజూరు చేశారు. 151 పాఠశాలల్లో రెండు మరుగుదొడ్లున్న గదులను అమర్చటం కోసం రూ.8 వేల చొప్పున, 94 పాఠశాలల్లో నాలుగు మరుగుదొడ్లున్న వాటిని అమర్చటం కోసం రూ.15 వేలు చొప్పున మంజూరు చేశారు. ధరూరు మండలంలో అత్యధికంగా 28 పాఠశాలలకు రూ.6.34 లక్షలు కేటాయించారు. పుష్కర టాయిలెట్లను తక్షణం అమర్చి వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టరు ఆదేశాలు ఇచ్చారు.

25న బహుజన పుస్తకావిష్కరణ సభ

తాడూరు : హైదరాబాద్‌లో ఈ నెల 25న బహుజన పుస్తకావిష్కరణ సభను నిర్వహిస్తున్నట్లు బహుజన సంఘాల జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ కె.శివప్రసాద్ తెలిపారు. తాడూరులో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా డా.కదిర కృష్ణ ఈ పుస్తకాన్ని రచించారన్నారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

గొర్రెపొటేళ్ళు అమ్మబడును, మ.నగర్ జిల్లాలో 20 కిలోల గొర్రెపొటేళ్ళు అమ్మకానికి కలవు, సరసమైన ధరకే ఆర్యోగ్యకరమైన గొర్రెపొటెళ్ళు అమ్మబడును, వెంకట్ 9573784231, 7799591100.

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9849978524.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

HEALTH CARE

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంప్లెక్స్ ఎదురుగా ✆ 9676804819.

REAL ESTATE

LAND FOR SALE

3.22 Acres of totally fenced land in Mahabubnagar to Hyderabad Highway (NH167), which is 400mtrs away from main Road at Appannapally/MBNR town. ✆9848623513.

44.37 Acres of Nala converted land in Makthal to Raichur Highway, Which is 10KM's away from Makthal town. ✆9848623513.

PLOT FOR SALE

మహ్మదాబాద్ స్టేజి మేన్ రోడ్ కోస్గి రోడ్, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రక్కన 200 చ॥ గజాల E/F ప్లాటు అమ్మబడును. సెల్: 9441189691, 7389936898.

JOBS

10th, Inter Degree పా/ఫే ఖాళీగా ఉన్న 39మంది స్త్రీ పురుషులు మా సంస్థ నందు జాబ్ చేయుటకు కావలెను, జీతం 9600+ 4000 కమీషన్ (ఫీరూప్) హిమాలయ రెస్టారెంట్ దగ్గర పద్మావతి కాలనీ. మ.నగర్ 9963280512.

Wanted plain Room Executives and Field Executives for Nagarkarnool, MBNR Star Moters, 9246963401/00

రెయిన్‌బో హాస్పిటల్ న్యూటౌన్ మ.నగర్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన MBBS, BAMS (or) BHMS డాక్టర్స్ & GNM/AMN సిస్టర్స్, రిసెప్షనిస్ట్, OT బాయ్స్ ఆయాలు అర్జెంటుగా కావలెను, సెల్: 8008139063, 8519999809.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Wanted Saly Boys/Girls minimum Expireance required 4to 5yrs work in pharmacy. Beside TDP office Padmavati colony, MBNR. ✆ 8096663096, 9700030263.

మీజిల్లాలోని కంపెనీలలో వర్క్ చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

నేహాషైన్ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు లేడి రిప్షనిస్టు, జనరల్ వార్డు సిస్టర్స్, OT సిస్టర్స్, ఫార్మసిస్టు వెంటనే కావలెను. మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్. సంప్ర: 9100628976.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

HYD 5 Star Hotels లో ఫిలీంస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 9133033175

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ) ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 10,000 to 17,000/- PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553632447.

డేటా ఎంట్రీ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ వెంటనే కావలెను. అనుభవం మరియు లోకల్ వారికి ప్రాధాన్యత, మంచి జీతం ఇవ్వబడును. Cont. kaashi ✆ 9959986317

FACULTY / TEACHERS

Wanted teachers to teach English, Maths, Social for Classes 1st to 7th Universal Central School, E/M Mettugadda, Mahabubnagar Dist. 9848228013.

HOSPITALITY

Wanted Duty Medical Officer (BAMS/BHMS/MBBS) for Hospital in Mahabubnagar. Cont. 9642503898, 8247871411

COLOUR AD
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-
BLACK & WHITE AD
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)
CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఏకీకృత సర్వీసురూల్స్ వెంటనే చేపట్టాలి

పీఆర్‌టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడు తుమ్మల సురేందర్‌రెడ్డి



పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేయిస్తున్న సురేందర్‌రెడ్డి

వంగూరు, న్యూస్‌టుడే : ఏకీకృత సర్వీసు రూల్స్, పదోన్నతులు, బదిలీలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని పీఆర్‌టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడు తుమ్మల సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం వంగూరు, ఉల్పర, కొండారెడ్డిపల్లి, రంగాపూర్ తదితర గ్రామాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలో పీఆర్‌టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయు నిరంతరంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం జరుగుతుందన్నారు. పింఛన్ ఉద్యోగుల హక్కు అని , అందుకోసమే సీపీఎస్‌ను వెంటనే రద్దుచేయాలని లేకుంటే ఉద్యమాలు తీవ్రంగా ఉంటాయన్నారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవు కార్యక్రమానికి పీఆర్‌టీయు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ అనుగుణంగా తక్షణమే పదోన్నతులు, బదిలీల కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఉపాధ్యాయులు నాణ్యతంగా విద్యనందించాలని, తల్లిదండ్రులు కూడా చిన్నారి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, జిల్లా కార్యదర్శులు కమలాకర్‌రావు, గోవర్దన్, మండల అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, కాటమయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కృష్ణాజలాల్లో నీటివాటాను తేల్చాలి

కొల్లాపూరు, న్యూస్‌టుడే : కృష్ణా జలాల్లో ప్రాంతాల వారిగా నీటి వాటాలను తేల్చాలని పాలమూరు అధ్యయన కమిటీ కన్వీనర్ రాఘవచారి, అఖిల పక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులలో జాప్యం తగదన్నారు. బుధవారం కొల్లాపూర్‌లోని కేఎల్ఐ అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. రాఘవచారి ప్రాజెక్టుల వారీగా, ముంపు నిర్వాసితుల సమస్యలు, పరిహారం తదితర వాటిపై చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాలమూరు ఎత్తిపోతల పథకంలో రెండు దశలుగా చేపట్టాలన్నారు. ఎగువ ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి సాగు నీళ్లు పారించుకోవాలని తెరాస ప్రభుత్వం తిరోగమన దిశగా పనిచేస్తుందని విమర్శించారు. దిగువ ప్రాంతం నుంచి ఎగువ ప్రాంతంకు నీరు ఎలా తీసుకెళ్తారని, ఇప్పటికైనా పాలమూరు ఎత్తిపోతల పథకంను జూరాల నుంచి, రేగిమాన్‌గడ్డ నుంచి చేపట్టాలన్నారు. డిండికి కృష్ణా జలాలు తరలించడం వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజా ఉద్యమంలో భాగంగా ఈనెల 28న కొల్లాపూర్‌లో ధర్నా చేపట్టనున్నామన్నారు. అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, బండివెంకట్‌రెడ్డి, బండిశ్రీను, తెదేపా నాయకులు చంద్రశేఖర్‌శెట్టి, పస్పుల నర్సింహా, శివానందం, సీపీఎం నాయకులు ఈశ్వర్, అశోక్ పాల్గొన్నారు.

రాజకీయ తిరుగుబాటుతోనే న్యాయం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

నాగర్‌కర్నూలు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పోలీసుల రాజ్యం కొనసాగుతోందని, రాజకీయ తిరుగుబాటుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓ ప్రైవేటు గార్డెన్స్‌లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ ప్రభుత్వ పాలన, హక్కుల సాధనపై ప్రశ్నిస్తే దళితులపై కేసులను నమోదుచేస్తూ రౌడీషీటర్లుగా ముద్రవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజినేపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మంగి విజయ్‌పై అక్రమంగా నమోదుచేసిన రౌడీషీట్ కేసును ఎత్తేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో ఇదే మాదిరిగా అకారణంగా కేసులను నమోదు చేస్తే అక్కడి పోలీస్ అధికారిని వెనక్కి పంపించాల్సి వచ్చిందని, ఇక్కడి అధికారినీ అదే రకంగా పంపించాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో బస్సులను తగలబెట్టడం కరెక్టే అయితే నేరేళ్లపల్లి సంఘటనలో లారీలను తగలబెట్టడం కరక్టేనన్నారు. నాగర్‌కర్నూల్‌లో జిల్లాలో రౌడీషీట్లు తెరువడానికి దళితులే కనిపిస్తున్నారా? భూందందాలకు పాల్పడుతూ అక్రమాలకు ఒడిగడుతున్న అగ్రకులాల వారు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. దళితులను అణగదొక్కే ప్రయత్నంలో భాగంగా కేసులను నమోదు చేస్తూ రౌడీషీట్లను తెరుస్తున్నారన్నారు. పోలీసులు దొరల కొమ్ము కాస్తున్నారని, దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో దళితులపై దాడులు, అత్యాచారాలు అధికంగా జరిగాయన్నారు. మూడేళ్లలో 120 మంది దళితులు హత్యకు గురవ్వడమే దీనికి నిదర్శనమన్నారు. నా కారును 45 రోజుల క్రితం కొందరు వెంబడించారని కేసు పెడితే ఇంతవరకు పోలీసులు ఏమీ తేల్చలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పెద్దదిక్కుగా ఉన్న వెంకయనాయుడు ప్రత్యక్ష రాజకీయాల్లోంచి ఉపరాష్ట్రపతిగా వెళ్లడంతో కొంత అవరోధం ఏర్పడుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాజ్యాంగ సవరణ చేయాలంటూ రెండు రాష్ట్రాలు కేంద్రానికి తీర్మానాలు పంపించాయని, వర్గీకరణ చేయడం మినహా కేంద్రానికి వేరే మార్గం లేదన్నారు. రాజ్యాంగ సవరణతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల కంటే దళితులే ముందు వరుసలో ఉన్నారని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన దళితులను ప్రభుత్వ పెద్దలు వెనక్కినెడుతున్నారన్నారు. ఇప్పుడున్న మంత్రి వర్గంలోని సగంమంది మంత్రులు తెలంగాణను వద్దన్నవారేనన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు వంకేశ్వరం నిరంజన్, మంగి విజయ్, జెట్టి ధర్మరాజు, రాంచందర్, తిరుపతయ్య, విజయ్, మస్తాన్, కాశన్న, ప్రభాకర్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



విశ్లేషణాత్మక తులనంపై రైతులకు వివరిస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూలు, న్యూస్‌టుడే : రైతులు పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని బిజినేపల్లి మండలంలోని పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త స్పందన అన్నారు. నాగర్‌కర్నూల్ మండలంలోని మంతటి గ్రామంలో బుధవారం ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు పంటల సాగులో మెలకువలపై రైతులకు పలు సలహాలు, సూచనలను అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శాస్త్రవేత్త స్పందన మాట్లాడుతూ పంటల సాగులో వస్తున్న మార్పులను రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ యాజమాన్య పద్ధతులను అవలంబించాలన్నారు. నేలలకు అనుకూలంగా ఉన్న పంటలనే సాగు చేస్తే దిగుబడులు పెరిగి రైతులు లాభాలను సాధిస్తారని వివరించారు. రసాయన ఎరువులను వినియోగిస్తే పెట్టుబడి పెరగడంతో పాటు పంట నష్టంపై ప్రభావం చూపుతుందన్న విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు. అనంతరం పంటల విశ్లేషణాత్మక తులనాన్ని విద్యార్థులు పటం వేసి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచి రాధ, ఎంపీటీసీ సభ్యుడు రాములు, రమేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆచార్య రాజారత్నం

వినియోగదారుల చట్టాలను పకడ్బందీగా అమలుచేయాలి

పీయూ ఉప కులపతి ఆచార్య రాజారత్నం

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : వినియోగదారుల చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య రాజారత్నం అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో 'వినియోగదారుల విద్య, పరిరక్షణ, సాధికరత' అనే అంశంపై బుధవారం నిర్వహించిన జాతీయ సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే వినియోగదారుడికి సమాజంలో ప్రాధాన్యత పెరుగుతుందని అన్నారు. వినియోగదారుల ఫోరం సైతం సరిగ్గా పని చేయడం లేదని, ఇవి చక్కగా పని చేస్తే చాలా మార్పులు తీసుకురావచ్చని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వినియోగదారులు వేసిన కేసుల విచారణ సైతం సరిగ్గా సాగడం లేదని, ఫలితంగా వినియోగదారులు కేసులు వేసేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. వినియోగదారుల హక్కులు, చట్టాల గురించి గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వినియోగదారుల విద్య కేంద్రం ఛైర్‌పర్సన్ సురేష్ మిశ్ర మట్లాడుతూ.. ప్రపంచీకరణ నేపథ్యంలో వినియోగదారుల సాధికారత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. సదస్సులు నిర్వహించి అధ్యాపకులు, పరిశోధకులకు మొదట అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వంద పరిశోధన పత్రాలతో కూడిన సావనీర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల విద్య సంయుక్త సంచాలకులు డా.మోరయ్య యూనీస్, ఐఐపీఏ సభ్యులు డా.స్పందనచంద, హైకోర్టు సీనియర్ న్యాయవాది గౌరీశంకర్, ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి, కన్వీనర్ విజయ్‌కుమార్, అధ్యాపకులు సురేష్, శంకర్, అనితరాణి, వైష్ణవి, నాగరాజుచారి, ఆరీఫ్, సుజాత అలీ, షరిఫా మరియమ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల పురోగతి అరకొరే

న్యూస్‌టుడే, పాలమూరు

ఉమ్మడి జిల్లాలో ఎన్నికైన సర్పంచుల పదవీకాలం నాలుగేళ్లు పూర్తి అయింది. ఎన్నో ఆశలు, లక్ష్యాలతో తొలిసారి సర్పంచులుగా ఎన్నికైన ఎంతోమంది అనుకున్న మేరకు పనులు చేయలేకపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి తగినన్ని నిధులను విడుదల చేయకపోవడం, వచ్చిన నిధులపైనా ఆంక్షలు విధించడం, రిజర్వేషన్లు ఉన్నచోట్ల మారని భర్తల పెత్తనం, ప్రభుత్వ పథకాలపై అవగాహనలేమి వంటి పలు కారణాలతో అనుకున్న లక్ష్యాలను చాలామంది సాధించలేకపోయారు. చీకట్లోనూ చిరుదివ్వెల్లా కొంతమంది సర్పంచులు మాత్రం అన్ని రంగాల్లో దూసుకుపోయారు. ప్రభుత్వ పథకాలను తమ గ్రామాలకు తెచ్చుకొని వాటి ద్వారా తమ పంచాయతీలను ఉత్తమ, ఆదర్శ పంచాయతీలుగా మార్చుకున్నారు. మేజర్ గ్రామ పంచాయతీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. వీటి పురోభివృద్ధి అనుకున్నంత లేదు. ఉమ్మడి జిల్లాలో పంచాయతీలకు నాలుగేళ్ల కిందట కొత్త సర్పంచులు పాలన పగ్గాలు చేపట్టినపుడు తమ పంచాయతీలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని జనం ఆశించారు. ఈ మేరకు సర్పంచులు కృషిచేస్తున్నా.. ఫలితంమాత్రం రావడం లేదు.

● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,148 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటికి గత నాలుగేళ్ల నుంచి మొత్తం రూ.380 కోట్ల నిధులు మాత్రమే విడుదల అయ్యాయి. ఇందులో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా విడుదల చేసే ఆర్థికసంఘం నిధులే ఎక్కువగా ఉన్నాయి. 13, 14వ ఆర్థికసంఘం నిధుల నుంచి ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాకు రూ.357.83 కోట్లు విడుదల అయ్యాయి. జిల్లాలకు వచ్చిన మొత్తం నిధుల్లో 90 శాతం వరకు ఇవే ఉన్నాయి. మిగతా రూ.20 కోట్లు కూడా రాష్ట్ర ఆర్థికసంఘం నిధులు, ఎస్సీ, ఎస్టీ పథకం, తలసరి ఆదాయం, వృత్తిపన్ను, సీనరేజ్ ఛార్జీలు, పంచాయతీల ఏకగ్రీవ నజరానాల రూపంలో నిధులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వ నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. 13వ ఆర్థికసంఘం నిధులు 2015-16 ఏడాది వరకు వచ్చాయి. అదే ఏడాది 14వ ఆర్థికసంఘం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం నియమించే ఆర్థికసంఘం అయిదేళ్ల వరకు కొనసాగుతుంది. 2011 ఏప్రిల్ నుంచి 2016 ఏప్రిల్ వరకు 13వ ఆర్థికసంఘం కొనసాగింది. వెంటనే 14వ ఆర్థిక సంఘం ప్రారంభమైంది.

● **రాష్ట్ర ఆర్థికసంఘం నుంచి అరకొర :** జిల్లాల విభజన జరిగాక మహబూబ్‌నగర్ జిల్లాలో 468 గ్రామ పంచాయతీలు.. నాగర్‌కర్నూల్ జిల్లాలో 300, వనపర్తి జిల్లాలో 185, జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోకి 195 గ్రామ పంచాయతీలు వచ్చాయి. వీటికి రాష్ట్ర ఆర్థికసంఘం నిధుల ద్వారా కేవలం రూ.1.49 కోట్లు వచ్చాయి. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడే అన్ని గ్రామ పంచాయతీలకు కలిపి 2015-16 ఏడాదిలో రూ.38.34 లక్షలు మాత్రమే మంజూరు చేశారు. చాలా తక్కువ మొత్తంలో ఈ నిధులు విడుదల అవుతున్నాయి. జనాభానుబట్టి తలసరి ఆదాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. ప్రతి మనిషికి నాలుగు రూపాయల చొప్పున నిధులను విడుదల చేస్తోంది. ఇవి కూడా గత నాలుగేళ్ల నుంచి రూ.1,65,35,600 మాత్రమే వచ్చాయి. వృత్తిపన్ను కింద రూ.5.08 కోట్లు రాగా, సీనరేజ్ చార్జీలు, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు, సర్పంచుల వేతనాలు తదితరాల కింద తక్కువగానే నిధులు వచ్చాయి.

● **80 పంచాయతీలు ఏకగ్రీవం :** ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నాలుగేళ్ల క్రితం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 80 గ్రామ పంచాయతీలు ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో ప్రస్తుత మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 26 గ్రామ పంచాయతీలు, నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి 19, వనపర్తి జిల్లా నుంచి 18, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి ఏకగ్రీవ నజరానా కింద రూ.9.17 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పంచాయతీలకు రూ.7.22 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారు.

● **ప్రగతిబాటలో ఆదర్శ పంచాయతీలు :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 65 గ్రామ పంచాయతీలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయి. అన్ని రంగాల్లో ఇవి పురోగతిలో ఉన్నాయి. సల్లోనిపల్లి, నిజాలాపూర్, రాయపల్లి, కాటవరం, మెంటేపల్లి, పామాపురం, అంకురు, అచ్యుతాపురం, అప్పాయిపల్లి, సుగూరు. తాటిపత్రితోపాటు మరికొన్ని పంచాయతీలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. అంతేకాకుండా రెండు పడకగదుల ఇళ్లు, హరితహారం, స్వచ్ఛభారత్, ఇంకుడు గుంతలు తదితర కార్యక్రమాల అమలులో ఇవి ముందుంటున్నాయి. ఇప్పటికే కొన్ని పంచాయతీలు జాతీయ, రాష్ట్ర ఆవార్డులను అందుకున్నాయి. ఉత్తమ పంచాయతీలుగానూ ఎంపికయ్యాయి. నజరానాలు తెచ్చుకున్నాయి.

● **ఈ - పాలన :** ఉమ్మడి జిల్లాలో మొత్తం 430 గ్రామ పంచాయతీల్లో ఈ - పాలన నడుస్తోంది. అనేక పంచాయతీల్లో అంతర్జాలం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కంప్యూటర్లు ఉన్నా.. వాటిని పర్యవేక్షణ చేసే సాంకేతిక సహాయకులు లేరు. దీంతో అవి దిష్టిబొమ్మలుగా పంచాయతీల్లో మిగిలాయి. ఈ కారణంగా కొన్ని పంచాయతీల్లో ఈ - పాలన పూర్తిగా పడకేసింది. ప్రతి పంచాయతీకి గత నాలుగేళ్ల నుంచి జనాభానుబట్టి కనీసం రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులు వచ్చాయి. వీటితోపాటు ఇతర పనులకు కూడా నిధులు వచ్చాయి. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు, సీసీ రహదారుల నిర్మాణం, మురుగు కాలువలకు నిధులు వచ్చాయి.

● **పేరుకే పెద్ద పంచాయతీలు :** ఉమ్మడి జిల్లాల్లో పేరుకు మాత్రమే పెద్ద పంచాయతీలు ఉన్నాయి. అక్కడే అన్నిరకాల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 మేజర్ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్గ, కోస్గి, కొత్తకోట, ఆత్మకూర్, రాజోలి, వడ్డేపల్లి, అలంపూర్, మల్దకల్, తెలకపల్లి, పాలెం, లింగాల, పెంట్లవల్లి తదితర మేజర్ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ పెద్ద పంచాయతీలకు నాలుగేళ్లలో రూ.కోటి నుంచి రూ. కోటీన్నర వరకు నిధులు వచ్చాయి. అయినా ఈ పెద్ద పంచాయతీలు అభివృద్ధికి దూరంగానే ఉన్నాయి.

● **రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ నిధులను కేటాయించాలి :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎక్కువ నిధులను కేటాయించాలి. నేను గత నాలుగేళ్ల నుంచి మా గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నా. వ్యక్తిగతంగా నాకు సంతృప్తిగానే ఉంది. పాలనపరంగా ఎక్కువగానే పనులు చేస్తున్నా. 13, 14వ ఆర్థికసంఘం నిధులు ఎంతో ఉపయోగపడ్డాయి. మా గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో అవార్డు రావడం ఆనందంగా ఉంది.



- ఇంద్రియ సాగర్, నిజాలాపూర్ గ్రామ సర్పంచి, మూసాపేట మండలం



● **కొన్ని పంచాయతీల్లో అభివృద్ధి :** ఉమ్మడి జిల్లాలో కొన్ని పంచాయతీలు అభివృద్ధిపథంలో ఉన్నాయి. పలు గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణాలు చాలావరకు పూర్తి అయాయి. వందశాతం సాధించిన గ్రామ పంచాయతీలు ఉన్నాయి. హరితాహారం కూడా మంచిగా కొనసాగుతోంది. సర్పంచులు బాగా చదువుకున్నవారు కొంతమంది ఉండటంతో కొన్ని పల్లెల్లో జీవన స్థితిగతులు మెరుగుపడుతున్నాయి.

- బి.వెంకటేశ్వర్లు, డీపీవో, మహబూబ్‌నగర్

చేపా.. చేపా.. నీరేదీ?

(మొదటిపేజీ తరవాయి) బంగారు తీగ రకాల పిల్లలను అందించాల్సి ఉంది. జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని పంపింగు చేస్తున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్లకు మాత్రమే నీళ్లు చేరాయి. ఇందులో ర్యాలంపాడులో కేవలం 0.80 టీఎంసీలు మాత్రమే ఉన్నందున మరింత నీరు చేరకపోతే ఈ రిజర్వాయరు కూడా చేపవిత్తనాన్ని వదలడానికి పనిరాదని మత్స్యశాఖ అధికారులు నిర్ణయించారు. ఇక తాటికుంట, నాగర్‌దొడ్డి, ముచ్చోనిపల్లి రిజర్వాయర్లకు జూరాల ప్రాజెక్టుకు భారీ స్థాయిలో వరద వస్తే తప్పా నీళ్లు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

● జూరాల రిజర్వాయరుతోపాటు కుడికాలువ పరిధిలో ఉన్న జమ్ములమ్మ రిజర్వాయరు, కాలువ పరిధిలో ఉన్న 10 చెరువులు, కుంటల్లో నీళ్లున్నాయి. వీటితోపాటు నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని మొదటి రిజర్వాయరు గుడ్డెందొడ్డిలో నీటినిల్వ ఉంది. వీటిలో ఈ నెలాఖరులోగా చేపవిత్తనాన్ని వదిలేందుకు మత్స్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబరు నెలలో భారీవర్షాలు కురిసి రిజర్వాయర్లు, చెరువులు, కుంటలకు నీళ్లు వస్తే వాటిలోనూ చేపవిత్తనాన్ని వదిలే అవకాశం ఉంది. ఎంత ఆలస్యమైతే చేప పెరుగుదలకు అంత సమయం తగ్గుతుంది. ఆగస్టు నెలలో చేప విత్తన్నాన్ని వదిలితే మార్చి, ఏప్రిల్ నాటికి కేజీ వరకు చేప పెరిగేది.



ప్రస్తుతం చేప విత్తనాన్ని వదలనున్న గుడ్డెందొడ్డి జలాశయం

మత్స్యకారులకు తీరని నష్టం



జిల్లాలో జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టుల కింద రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో నీళ్లు చేరి అనుకొన్నట్టు కోటిన్నర వరకు చేపవిత్తనాన్ని వదిలితే దాదాపు ఆరు వేల మత్స్యకారులకు జీవనోపాధి దొరికేది. సెప్టెంబరులోనూ ఇదే పరిస్థితి కొనసాగితే చేపల ఉత్పత్తి సగం పడిపోతుంది. దీంతో వేలాది మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వం ఇలా నష్టపోయినవారిని గుర్తించి ఆదుకునేలా చర్యలు చేపట్టాలి.

– నర్సింహులు, మత్స్య సహకార సంఘం సలహా సభ్యుడు

నీళ్లున్న ప్రతిచోట చేపవిత్తనాన్ని వదిలేందుకు సిద్ధం



గతేడాది నోటిఫైడ్ చెరువుల్లో మాత్రమే చేపవిత్తనాన్ని వదిలాం. ఈ ఏడాది నుంచి నీటివసతి ఉన్న రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు అన్నింటిలో చేప విత్తనాన్ని వదిలేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సరైన పరిమాణంలో చేపపిల్లలు పెరిగేవరకు సంరక్షించుకుంటే అధిక దిగుబడులను పొందుతారు. జిల్లాలో కోటికిపైగా చేప పిల్లలను వదిలేందుకు ఏర్పాట్లు చేశాం. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతి రాగానే నీళ్లున్న రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో చేపపిల్లలు వదిలేందుకు సిద్ధంగా ఉన్నాం. మిగతాచోట్ల సెప్టెంబరులో నీళ్లు చేరితే వాటిలోనూ చేపవిత్తనాన్ని వదులుతాం. నీళ్లు రాకపోతే పరిస్థితిని ప్రభుత్వానికి నివేదిస్తాం.

– మధుసూదన్, జిల్లా మత్స్యశాఖాధికారి

చికెన్ ధరలు

	వెన్‌కాబ్
ఫాంరేటు	82–00
రిటైల్	97–00
డ్రెస్డ్	136–00
స్కిన్‌లెస్	160–00

స్త్రీనిధి రుణాల వసూలుపై దృష్టి పెట్టండి

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి ద్వారా ఇచ్చిన వడ్డీలేని రుణాలను పలు సంఘాలు చెల్లించడం లేదని, వీటి వసూలుపై దృష్టి పెట్టాలని డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో నిర్వహించిన జిలా మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బాలానగర్, కోయిలకొండ, గండీడ్, దామరగిద్ద తదితర మండలాల్లో 16 శాతం మంది రుణాల కంతు చెల్లించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక్క కృష్ణా మండలంలోనే వందశాతం రుణాలు వసూలు అయ్యాయని చెప్పారు. ఆసరా పింఛన్ల పంపిణీలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించడానికి మారుమూల ప్రాంతాలలో మహిళా సంఘాల చేత పంపిణీ చేయించడానికి సిద్ధం అవుతున్నట్లు చెప్పారు.



SREE VISVESVARAYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE (SVITS)
(V) Chowderpally, (M) Devarkadra, Mahabubnagar, T.S - 509204
Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Hyderabad.
I YEAR MBA - SPOT ADMISSIONS - 2017 - 18
The Interested Candidates I-Cet - 2017 Qualified & Not Qualified candidates can apply for I Year MBA Course left over vacancies. The Spot Admissions will be held on 24-08-2017 at college campus and to must attend the spot admissions along with all original certificates and requisite fee. Qualification : Any Degree 50%, (49.5%) for OC, and 45% (44.5%) for (SC, ST, BC) are to be considered.
M.Tech "B" Category Admission Notification 2017-18

PG COURSE	INTAKE	30% B CATEGORY SEATS
M.Tech (AMSE)	18	5

The prescribed application forms are available in the college Office/college website : www.svitsmbnr.ac.in. The last date for receipt of applications is 30.08.2017. The admissions will be made as per the guidelines of TS Govt Qualification : B.Tech (Mech. Engg) Degree: 50% Application fee is Rs 500/-
For more details cont : Camp Office, Mahabubnagar. Ph. 08542-249236
Sd/- Principal : 9505506207 / 9505506523

అలంపూర్

నేటి నుంచి గ్రామాల్లో ఎంఆర్ టీకా పంపిణీ

రాజోలి : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నుంచి విద్యార్థులకు ఎంఆర్ టీకా వేయించడం జరుగుతుందని సీహెచ్‌వో డా.షబ్బీర్ హుస్సేన్ తెలిపారు. మండలకేంద్రమైన రాజోలి మినహా మిగిలిన అన్ని గ్రామాలలో 9 నెలల నుంచి 19 సంవత్సరాల వయసున్న వారందరికీ ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా దరిచేరకుండా ఉండేందుకు అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఒకే టీకా వేస్తామన్నారు. తల్లిదండ్రులంతా సహకరించాలని కోరారు.

నేడు కార్పొరేషన్ రుణాలకు మౌఖిక పరీక్షలు

అయిజ, న్యూస్‌టుడే : ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం నగరపంచాయతీ కార్యాలయంలో ముఖాముఖి నిర్వహిస్తున్నట్టు కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. అయిజ ఎస్‌బీఐ (ఎస్‌బీహెచ్) పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నిజ ధ్రువపత్రాలతో ఎంపికకు హాజరు కావాలన్నారు.

మట్టి పరీక్షలు మృగ్యం

● గ్రామాల్లో భూసార పరీక్షలు చేయని వైనం

● నమూనాల సేకరణతోనే సరి



రాజోలి వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్షల కిట్

న్యూస్‌టుడే, రాజోలి

భూసార పరీక్షల కోసం వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరిస్తున్నా.. ఫలితాల ఆలస్యంతో రైతులకు పెద్దగా ఉపయోగపడేవి కావు. ఇలాంటి ఇబ్బందులు ఉండకుండా.. భూసార పరీక్షలు 24 గంటల్లో జరిగేలా.. రైతులకు ప్రయోజనం చేకూరాలన్న ఉద్దేశంతో.. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రాలతో పాటు, పెద్ద గ్రామాలలో 'భూసార పరీక్షల మినీ ల్యాబ్'లను ఏర్పాటు చేశారు. పరీక్షలకు సంబంధించిన యంత్రాలను, పరికరాలను, రసాయనాలను అందుబాటులో ఉంచారు. ఖరీఫ్ ప్రారంభంలో వీటిని ఏర్పాటు చేసినా కొత్త కిట్లతో ఈ ఏడాది ఒక్క భూసార పరీక్ష జరగలేదు. దీనికి తోడు వ్యవసాయ విస్తరణ అధికారులకు అవసరమైన శిక్షణ ఇవ్వలేదు. నియోజకవర్గంలో అందించిన భూసార కిట్లు వ్యవసాయ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో మూలుగుతున్నాయి. ఫలితంగా సాగుకు భూమి అనువైనదా.? కాదా.? ఆమ్లక్షార గుణాలను ఏమేరకు కలిగి ఉందనే విషయం అన్నదాతలు తెలుసుకోకుండా ఈ ఏడాది ఖరీఫ్ సాగు ప్రారంభించారు.

మినీ ల్యాబ్‌ల ఏర్పాటు ఇలా.. : జాతీయ సుస్థిర వ్యవసాయ పథకం కింద ఒక్కసారి భూసార పరీక్షలు చేస్తే మూడేళ్ల వరకు వాటి అవసరం లేకుండా ఉంటుంది. నియోజకవర్గంలోని వడ్డేపల్లి, రాజోలి, ఇటిక్యాల, మానవపాడు, ఉండవెల్లి, అలంపూర్, అయిజ మండలాల్లో మొత్తం 20 గ్రామాలలో భూసార పరీక్ష ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో రాజోలి మండలం మినహా ప్రతి మండలంలో 3 గ్రామాలను ఎంపిక చేసి మినీ ల్యాబ్ ప్రారంభించారు. ఒక్కో కిట్ ద్వారా 150 మట్టి నమూనాలకు భూసార పరీక్షలు చేయవచ్చు. భూమిలో పీహెచ్, ఈసీ, ఆర్గానిక్ కార్బన్, నైట్రోజన్, పొటాష్, ఫాస్పరస్, జింకు, సల్ఫర్, ఐరన్, బోరాన్, మెగ్నీషియం వంటి 13 రకాల పరీక్షలు చేయవచ్చు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఏఈవోలు విస్తృతంగా భూ సర్వేలో తలమునకలై ఉండటంతో భూసార పరీక్షలపై దృష్టి పెట్టలేదు. ఒక్కో కిట్‌కు 150 పరీక్షల చొప్పున 3వేల పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం వెయ్యి వరకు మట్టి నమూనాలను మాత్రమే సేకరించి ఉంచారు. వాటిని పరీక్షించి ఫలితాలు వెలువరించాల్సి ఉంటుంది.

పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసిన గ్రామాలు..

రాజోలి : రాజోలి, మాన్‌దొడ్డి
వడ్డేపల్లి : వడ్డేపల్లి, రామాపురం, జూలకల్
అలంపూర్ : అలంపూర్, క్యాతూర్, బుక్కాపూర్
మానవపాడు : కొర్విపాడు, మానవపాడు, అమరవాయి
ఇటిక్యాల : తిమ్మాపూర్, ఇటిక్యాల, షాబాద్
ఉండవెల్లి : ఉండవెల్లి, తక్కశిల, పుల్లూరు
అయిజ : ఉత్తనూరు, అయిజ, పులికల్

అవగాహన లోపంతోనే..

ఏడు మండలాల్లో మొత్తం 105 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 49వేల హెక్టార్లకు పైగా సాగు భూమి ఉంది. 89వేల మందికి పైగా అన్నదాతలు ఉన్నారు. వీరంతా ఖరీఫ్, రబీ సీజన్లలో వరి, పత్తి, మొక్కజొన్న, మిరప, కంది, మిర్చి, పప్పుశనగ, జొన్న తదితర పంటలను అధికంగా సాగు చేస్తారు. భూసార పరీక్షలపై అవగాహన లేకపోవడం, మట్టి నమూనాలు ఇచ్చినా ఆలస్యంగా ఫలితాలు రావడంతో.. నియోజకవర్గంలో 60శాతానికి పైగా రైతులు భూసార పరీక్షలు చేయించకుండానే పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామాలకు భూసార పరీక్షలు అందుబాటులోకి వచ్చినా.. ఏఈవోలు అందుబాటులో ఉన్నా.. ఫలితం లేకుండా పోయింది. అందించిన కిట్లు కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో రూ.లక్షల నిధులు వృథాగా మారాయి.

భవనాల నిర్మాణం పూర్తయితేనే ఫలితం..

భూసార పరీక్షలు చేసేందుకు ల్యాబ్‌లను అందించినా.. వాటిని ఒక చోట ఉంచి పరీక్షలు నిర్వహించేందుకు భవనాలు లేకపోవడం కూడా సమస్యగా మారింది. ఏడు మండల కేంద్రాల్లో వ్యవసాయ అధికారుల భవనాలు ఉండటంతో అందులో యంత్రాలను ఉంచి భూసార పరీక్షలు చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో అనువైన భవనాలు లేకపోవడంతో ఏఈవోలు పరీక్షలు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. భూసార పరీక్షల విషయంలో రైతులకు ఇబ్బందికర పరిస్థితిని తొలగించేందుకు ప్రభుత్వం గ్రామాల్లోనే భూసార పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. దాదాపు అన్ని ప్రాంతాల్లో పంచాయతీ భవనాల్లోనే కిట్లను ఉంచడంతో.. పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఆసక్తి చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వ్యసాయ క్లస్టర్ల భవనాలు నిర్మించేందుకు చర్యలు ప్రారంభించడంతో.. సమస్య తీరనుంది. భవనాలు అందుబాటులోకి వస్తేనే ఫలితం రానుంది.



కిట్లు ఆలస్యంగా రావడంతోనే .. : నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు భూసార పరీక్షల కిట్లు ఆలస్యంగా రావడం వల్ల పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించలేకపోయాం. కిట్లు వచ్చే నాటికి చాలా మంది రైతులు పంటలను సాగు చేయడం వల్ల కుదరలేదు. భూసార పరీక్షలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తాం. **ఖాద్రి, ఏడీవో, అలంపూర్.**

దళితులు, మైనార్టీలపై దాడులు తగదు



అలంపూర్ : మాట్లాడుతున్న నాయకులు

అలంపూర్ పట్టణం, న్యూస్‌టుడే : గోవుల సంరక్షణ పేరుతో దళితులు, ముస్లింలపై దాడులు తగదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. బుధవారం అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో దళిత శోషన్ ముక్తి మంచ్ జాతీయ సమావేశాల సందర్భంగా కేవీపీఎస్ పతాకాన్ని ఉపాధ్యాయుడు అబ్దుల్‌హక్ ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని రాజు ఆరోపించారు. దేశంలో 93 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల పేదలున్నారని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదని, కేవలం 7 శాతం మందికి అనుకూలంగా పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే సమావేశాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కేవీపీఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ నాయకుడు మహేష్, నాయకులు, కార్యకర్తలు నాగరాజు, అయ్యస్వామి, కురుమన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఉండవల్లిలో కేవీపీఎస్ మండల కార్యదర్శి పరశురాముడు ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఇప్పటికీ అంటరానితనం కొనసాగుతుండటం మానవత్వానికే మచ్చ అన్నారు. పోలీసులు థర్డ్‌డిగ్రీని దళితులపై ఉపయోగించి హింసించడం దారుణమని ఆరోపించారు. ఈ నెల 27, 28 తేదీలలో డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలు హైదరాబాద్‌లో జరగనున్నాయని, ఈ సమావేశాలకు దళితులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మదన్‌మోహన్, కేవీపీఎస్ మండల అధ్యక్షులు సుంకన్న, సీపీఎం మండల కార్యదర్శి మద్దిలేటి, బాబిరెడ్డి, కేవీపీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

రాజోలి : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. మొత్తం 42 మంది ఉపాధ్యాయులు పీఆర్టీయూ సభ్యత్వం తీసుకున్నట్లు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ రాజీలేని పోరు సాగిస్తోందని పేర్కొన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఈవో మురళీధర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు వీరేశప్ప, నాయకులు భాస్కర్, మగ్బుల్, నరేష్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్రామయ్యశెట్టి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. గొందిమల్ల, బుక్కాపురం, ఊట్కూర్, భీమవరం, క్యాతూర్, లింగనవాయి పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పీఆర్‌టీయూ సభ్యతం నమోదు చేయించారు. రాష్ట్ర బాధ్యులు డి.రాములు, అబ్దుల్‌హక్, నాయకులు వెంకటరంగయ్య, వెంకట్‌నాయుడు శ్యాంసన్, నాగేశ్వర్‌రావు, అహ్మద్‌హుసేన్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

జల్లాపురం (మానవపాడు), న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని మెనూ ప్రకారం వంటలు చేసి విద్యార్థులకు అందించాలని ఎంఈవో శివప్రసాద్ అన్నారు. బుధవారం జల్లాపురం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాల ప్రార్థనలో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి మొదటి స్థానంలో వచ్చేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



బోనాలతో మహిళలు

భక్తిశ్రద్ధలతో బోనాలు

తిమ్మాపురం (ఇటిక్యాల), న్యూస్‌టుడే : మండలంలోని తిమ్మాపురంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. పిండి వంటలు వండి గ్రామ దేవత సుంకులమ్మకు నైవేద్యం సమర్పించారు. గ్రామ సమీపంలోని చెరువు కట్టపై కొలువైన సుంకులమ్మ గుడి వద్దకు ఊరేగింపుగా వెళ్లి మహిళలు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఘనంగా షాలీ పహిల్వాన్ ఉర్సు

అమరవాయి (మానవపాడు) : మండలంలోని అమరవాయిలో షాలీ పహిల్వాన్ దర్గాలో ఉర్సును గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు సందర్భంగా గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గంధాన్ని గుర్రంపై మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

ఇటిక్యాల, న్యూస్‌టుడే : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా మండల అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా, యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ మంజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం బాధ్యులు దశరథం సాగర్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న సైనిక చర్యతో నిజాం ప్రభుత్వాన్ని భారతదేశంలో విలీనం చేశారని.. తెలంగాణలోని 8 జిల్లాలు, మహారాష్ట్రలోని 4 , కర్ణాటకలోని 4 జిల్లాలకు నైజాముల నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించారన్నారు. దీనిని పురస్కరించుకొని మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాన్ని జరుపుకొంటున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అధికారంలోకి రాకముందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పిన తెరాస అధికారంలోకి వచ్చాక ఎంఐఎం పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్17న విమోచన దినోత్సవంను అధికారంగా నిర్వహించక పోతే భాజపా మండల స్థాయి నుంచి ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కార్యకర్తలు బీమ్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, శివ, ప్రవీన్‌కుమార్, అశోక్ , మహేష్ పాల్గొన్నారు.



తహశీల్దార్ మంజులకు వినతి ప్రతం అందజేస్తున్న భాజపా నాయకులు

శాంతినగర్ : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వడ్డేపల్లి భాజపా మండల అధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్ అధ్వర్యంలో నాయకులు బుధవారం తహశీల్దార్ చంద్రమౌళికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గీత సెల్ అధ్యక్షుడు వీరేష్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, రాజోలి మండల అధ్యక్షుడు నాగరాజు, హుస్సేన్, బాస్కర్‌గౌడు, శ్రీనివాస్, సూరి, రాజు, మహేష్ పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అలంపూర్

పోలీసు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

అలంపూర్, న్యూస్‌టుడే : ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న పోలీసు ఉద్యోగాల కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి అలంపూర్ చౌరస్తా వైష్ణవి జూనియర్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరస్పాండెంట్ ప్రకాష్‌గౌడు తెలిపారు. అసక్తి, అర్హత ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు చరవాణి సంఖ్య : 8297170535, 9063818344లో సంప్రదించాలని కోరారు.



గణనాథుడి స్వాగతానికి ఘనమైన ఏర్పాట్లు

అయిజ, న్యూస్‌టుడే : వినాయక చవతిని పురస్కరించుకుని నియోజవకర్గంలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు యువత పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పెద్ద పట్టణాలైన అయిజ, అలంపూర్, శాంతినగర్, ఎర్రవల్లి తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను నిలిపేందుకు యువత మండపాలను ముస్తాబు చేశారు. శుక్రవారం పండుగ సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు విద్యుద్దీకరణ చేశారు. అయిజలో యువత సందడి నెలకొంది. ఇప్పటికే ప్రత్యేకంగా షెడ్లను ఏర్పాటు చేశారు. షామినాలు, అలంకరణ పూర్తయింది. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు ముందస్తుగా శాంతికమిటీలతో సమావేశాలు నిర్వహించారు. అనుమతి, నిబంధనలను వివరించారు. అయిజ మండలంలో అత్యధికంగా సుమారు 40 విగ్రహాలకు పైగా ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రణాళిక రూపొందించారు. విద్యుత్తు అధికారుల నుంచి అనుమతి కూడా తీసుకున్నారు. తుంగభద్ర నదిలో నీటిప్రవాహం తక్కువగా ఉండటంతో నిమజ్జనానికి సుంకేసుల బ్యారేజీకి వెళ్లాలని నిర్ణయించారు.

గ్రామాల్లో ముస్తాబైన మండపాలు

రాజోలి : అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకొనే వినాయక చవితి ఉత్సవాల కోసం గ్రామాలలో నిర్వాహకులు మండపాలను సిద్ధం చేసే పనులు ప్రారంభించారు. రాజోలి, మాన్‌దొడ్డి, పెద్ద తాండ్రపాడు, పచ్చర్ల తదితర గ్రామాలలో వీధి వీధిన గణనాథుడి ప్రతిమలను ప్రతిష్ఠించేందుకు యువకులు తడకలతో పంది వేశారు. రంగురంగుల కాగితాలను, విద్యుత్తు దీపాలను అమర్చారు. యువకులు కూడళ్ళ, రహదారుల పక్కన మండలపాలను అందంగా ముస్తాబు చేస్తున్నారు.



రాజోలి : మండపాన్ని సిద్ధం చేస్తున్న యువకులు

అనుమతి తప్పనిసరి ..

ఇటిక్యాల : వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే వారు పోలీసు స్టేషన్‌లో అనుమతి తీసుకొని వివరాలు నమోదు చేసుకోవాలని ఎస్ఐ జగదీష్ సూచించారు. శుక్రవారం వినాయక చవితి ఉండగా ఇప్పటి వరకు ఏడు మండపాలకు మాత్రమే అనుమతి తీసుకున్నారన్నారు. అనుమతి లేకుండా గ్రామాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఠాణా, పంచాయతీ, విద్యుత్తుశాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకొని వినాయక చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో డీజేలను ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

కంటి వెలుగుతో కళ్లను కాపాడదాం

మాన్‌దొడ్డి(రాజోలి), న్యూస్‌టుడే : మానవ శరీరంలో అన్ని అవయవాల కంటే కళ్లు ఎంతో ప్రధానమైనవని వాటిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని మాన్‌దొడ్డిలో సర్పంచి నర్సింహులుగౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద 'కంటి వెలుగు' కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కళ్లకు పరీక్షలు జరిపించుకోవాలని, అంధత్వం దరిచేరకుండా చూసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఏఈవో రాజేష్, సీసీ బుచ్చన్న, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సమావేశం..

అయిజ : కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై గురువారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగేంద్ర పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంధత్వ నివారణపై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టీటీదొడ్డి, సింధనూరు, ఉప్పల, మేడికొండ, పులికల్, కుట్కనూరు, సీటీపాడు, తూంకుంట, ఉత్తనూరు, బింగిదొడ్డి, ఎక్లాస్‌పూర్ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీల్లో ఆరోగ్యలక్ష్మి కమిటీల ఏర్పాటు

అలంపూర్, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాలలో 11 మంది సభ్యులతో ఆరోగ్యలక్ష్మి కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం అలంపూర్ పట్టణం రెండో అంగన్‌వాడీ కేంద్రం కమిటీ ఛైర్మన్‌గా మహేష్, ఆశ కార్యకర్త విజయమ్మ, గర్భిణిగా ఆత్మ, గ్రామ సమన్వయకర్తగా ఇందిరమ్మ, శాలుబీ, విశ్రాంత ఉపాధ్యాయుడు కృష్ణయ్య, సైన్స్ ఉపాధ్యాయురాలు అస్రాఫ్‌పాతిమ, కన్వీనర్‌గా అంగన్‌వాడీ కార్యకర్త ఏమేలమ్మ, కిశోరబాలికల తల్లి లక్ష్మినారాయణమ్మ, ప్వారతమ్మ, కవితలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పచ్చదనంపై చిన్నారుల నాటిక

అయిజ, న్యూస్‌టుడే: బ్రైట్‌స్టార్స్ పాఠశాలలో బుధవారం హరితదినం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు, చెట్లు, పొలాలు, పచ్చదనం వల్ల కలిగే లాభాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పచ్చని దుస్తుల్లో చిన్నారులు చెట్లవేషధారణలో నాటిక ప్రదర్శన ఆకట్టుకుంది. హెచ్ఎం దివ్యజ్యోతి, ఏస్తేర్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఆకుపచ్చ దుస్తుల్లో చిన్నారులు

సీపీఎస్ విధానం రద్దు చేయాలని నిరసన

అయిజ, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రతలేకుండా చేసిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని బుధవారం ఉప్పలలోని పాఠశాల ముందు ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. పాత పింఛను విధానాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండు చేశారు. ఇందుకు సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో ప్రతిఒక ఉద్యోగి పాల్గొనాలని కోరారు. ఉప్పల పాఠశాల సముదాయ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు బస్సన్న, మల్లేశ్, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులు తరిమికొడదాం

తుమ్మిళ్ల (రాజోలి), న్యూస్‌టుడే : ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా వ్యాధులను తరిమికొట్టేలా ప్రతి ఒక్కరికీ టీకా వేయించాలంటూ తుమ్మిళ్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ కొనసాగింది. కొత్త వరద గృహాల వద్ద తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఒక టీకా వేయిస్తే రెండు వ్యాధులు నయం అవుతాయని, 9 నెలల నుంచి 19 సంవత్సరాల వయసున్న వారందరికీ రుబెల్లా టీకా వేయించాలని వైద్య సిబ్బంది ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శిరీష, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజోలి: తుమ్మిళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సింధనూరు (అయిజ), న్యూస్‌టుడే : మండలంలోని సింధనూరులో బుధవారం రుబెల్లా టీకాపై ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలో ర్యాలీని సర్పంచి శివగీతమ్మ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలోని వివిధ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. 15 ఏళ్లలోపు చిన్నారులందరికీ టీకా వేయించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆశలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లాపై ర్యాలీ



అయిజ : ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచి

దర్పణం

రహదారి ఇలా.. నడక ఎలా?

రాజోలి, న్యూస్‌టుడే : అంతర్గత రహదారులు అధ్వానంగా ఉండటంతో మండలంలోని రాజోలి వరద గృహాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. 1200 గృహాలు నివశించే ఆ ప్రాంతంలో రహదారులు పెద్ద గోతులతో నడకే నరకప్రాయంగా మారింది. ఏది కొనాలన్నా.. ప్రజలు ప్రధాన రహదారికి రావాల్సి ఉండటంతో.. వర్షం పడినప్పుడు నడిచేందకు రాక, ద్విచక్రవాహనాలు వెళ్లక అల్లాడుతున్నారు. రాత్రివేళ ఇళ్లు దాటి బయటకు రాలేకపోతున్నామని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న రహదారి ఇలా..

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



అయిజ : మొక్కను నాటుతున్న ఎంపీపీ

జూలకల్ (శాంతినగర్), న్యూస్‌టుడే : వడ్డేపల్లి మండల పరిధిలోని జూలకల్‌లో బుధవారం ఈవోపీఆర్డీ సురేష్‌కుమార్ మొక్కలు నాటారు. గ్రామంలో ప్రతి ఇంటి ఎదుట నాలుగు మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పారిశుద్ధ్యపైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మార్తమ్మ, కార్యదర్శి వీరన్న, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అయిజ, న్యూస్‌టుడే : అయిజలో బుధవారం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ సుందర్‌రాజు మండల కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీస్థలంలో మొక్కను నాటి నీళ్లు పోశారు. ప్రతిఒక్కరూ అయిదేసి మొక్కలను దత్తత తీసుకుని మొక్కలను పెంచాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల మాదిరిగానే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని ఆయన సూచించారు. ఇప్పటికే ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. ప్రతిమొక్కను సంరక్షిస్తేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సత్యారెడ్డి, తెరాస నాయకులు రామాచారి, కార్యాలయ పర్యవేక్షకులు సాయిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ, న్యూస్‌టుడే : హరితహారంలో భాగంగా అయిజ - కర్నూలు మార్గంలో ఉప్పల క్రాస్‌రోడ్డు దగ్గర రహదారికి ఇరువైపులా సుమారు 2వేల మొక్కలను నాటగా వర్షాభావంతో సుమారు 1500 మొక్కల వరకు వాడుబట్టాయి. బుధవారం అధికారులు మొక్కలను పరిశీలించి వాటిస్థానంలో కొత్తగా మొక్కలు నాటి నీళ్లుపోసే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు ఎక్కడైనా వాడుబట్టినట్టు తెలిస్తే తమదృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో నాగేంద్ర పేర్కొన్నారు. కర్నూలు రహదారిలో కొత్తమొక్కలను ఆయన దగ్గరుండి నాటించారు. 17 గ్రామపంచాయతీల పరిధిలో సిబ్బంది, గ్రామస్థులు సహకరించాలని ఆయన కోరారు.

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99084 54448 | ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి 80085 33277 | 1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ ఉచితంగా ఫోన్ చేయండి | ప్రతిరోజూ ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

సంకట హరుడా.. స్వాగతం



ఏనుగొండ : గొడుగునీడలో ప్రతిమలను అమ్ముతున్న మహిళ



కొనుగోలుదారుల కోరిక మేరకు తుదిమెరుగులు దిద్దుతున్న విక్రయదారు

వినాయక చవితికి ఇంకా ఒక రోజు మాత్రమే మిగిలి ఉండటంతో ప్రతిమలను మండపాలకు తరలించే పనిలో యువత నిమగ్నమయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ, అప్పన్నపల్లి ప్రాంతాల్లో తయారు చేసిన విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. జిల్లా కేంద్రానికి చుట్టు పక్కల ప్రాంతాలలో ప్రతిష్ఠించే గణనాథులను ముందస్తుగానే మండపాలకు తరలిస్తున్నారు. దీంతో జిల్లా కేంద్రంలోని గణనాథుల విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. భక్తుల అభిరుచికి తగ్గట్టుగా వివిధ రూపాలు అందుబాటులో ఉండటంతో ఇక్కడే కొనుగోలు చేయడానికి ఆసక్తిని కనబరుస్తున్నారు. భారీ విగ్రహాలను ప్రతిష్ఠించే భక్తులు హైదరాబాద్, బెంగళూరు నుంచి తీసుకు వస్తున్నారు. విగ్రహాల తరలింపు పాలమూరుకు ఇప్పుడే పండగశోభను తెచ్చి పెట్టింది. ఆ దృశ్యాలను 'ఈనాడు' క్లిక్‌మనిపించింది.

చిత్ర కదంబం

- ఈనాడు, మహబూబ్‌నగర్



విక్రయకేంద్రాలలో ఆకట్టుకుంటున్న ప్రతిమలు



ట్రాక్టర్‌లో మండపానికి తరలిస్తున్న హన్వాడకు చెందిన యువకులు

హద్దు దాటిన వ్యసనం

- మందుబాబులతో కిక్కిరిసిన దుకాణాలు
- ఎమ్మార్పీ ఉల్లంఘించినా చర్యలు శూన్యం
- చౌరస్తాలో ప్రయాణికులకు అవస్థ



మద్యం దుకాణం వద్ద మందుబాబుల సందడి

న్యూస్‌టుడే, అలంపూర్ చౌరస్తా (ఉండవల్లి)

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా కర్నూలులో మద్యం విక్రయాలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన అలంపూర్ చౌరస్తాలో మద్యం దుకాణాలు అందుబాటులో ఉండటంతో మద్యంప్రియులు ఇక్కడికి బారులు కట్టారు. ఇదే అదునుగా భావించిన మద్యం దుకాణాల నిర్వాహకులు ఎమ్మార్పీ ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు మద్యం అమ్మకాలు జరిపారని మద్యం ప్రియులు ఆరోపించారు. ఎమ్మార్పీ ధరలను ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరిపిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన మద్యనిషేధ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ తతంగం గత రెండు రోజుల నుంచి పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు కూడా అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని, నెలనెలా మామూళ్లు ముట్టడం వల్లే చర్యలు తీసుకోలేకపోతున్నారనే ఆరోపణలు మద్యంప్రియుల నుంచి బాహాటంగా వెల్లువెత్తుతున్నాయి. బుధవారం మద్యం దుకాణాలు మందుబాబులతో కిటకిటలాడగా.. ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మద్యం తాగిన మందుబాబులు ఒక్కసారిగా రోడ్డుపైకి వస్తుండటంతో మహిళా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన పోలీసులు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మద్యం దుకాణాల ముందు ఇలా..

రైల్వే కోచ్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు

ఉండవల్లి : మండల పరిధిలోని బైరాపురం గ్రామం సమీపంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తహశీల్దార్ మదన్‌మోహన్ తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పంచలింగాల సమీపంలో నుంచి బైరాపురం వరకు ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరగనుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం కావాల్సిన భూమిని స్థానిక రైతులతో పాటు వక్ఫ్‌బోర్డు, దేవదాయ శాఖ భూమిని సేకరించామన్నారు. రైతుల నుంచి దాదాపు 26 ఎకరాలు సేకరించగా.. వక్ఫ్‌బోర్డు, దేవదాయ శాఖలకు చెందిన మరో ఆరు ఎకరాల భూమిని సేకరించినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ ఆదేశాల మేరకు ఒక్కో ఎకరాకు రూ.12 లక్షల వరకు పరిహారం చెల్లించనున్నట్లు ఆయన వివరించారు. సేకరించిన భూములకు సంబంధించిన పూర్తి పత్రాలు తీసుకున్న తర్వాత.. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ధృవపత్రాలను మరోసారి క్షుణ్నంగా పరిశీలిస్తామని అనంతరం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

స్వైన్‌ఫ్లూ కేసు నమోదు

బాదేపల్లి న్యూస్‌టుడే : జడ్చర్ల మండలంలో స్వైన్‌ఫ్లూ కేసు నమోదైంది. 25 ఏళ్ల యువకుడు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కానీ ఫలితం కనిపించకపోవడంతో హైదరాబాద్ గాంధీ తీసుకెళ్లాలని డాక్టర్ సూచించారు. అతన్ని పరీక్షించిన వైద్యులు స్వైన్‌ఫ్లూ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. ఆ యువకుడికి మెరుగైన చికిత్సలు అందుతున్నాయని స్థానిక వైద్యుడు తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ముందస్తు స్వైన్‌ఫ్లూ నివారణ మందులను పంపిణీ చేశామని చెప్పారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధ్యయనం

మద్దలబండ(మల్దకల్) న్యూస్‌టుడే : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధ్యయనం చేయడానికి మండల పరిధిలోని మద్దలబండకు వచ్చామని జపాన్ ఏసీఈ సంస్థ సమన్వయకర్త యేసాక ఓకామొట్టో అన్నారు. బుధవారం బృందం సభ్యులు గ్రామంలో స్పీడ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలకార్మిక పాఠశాలను సందర్శించారు. అనంతరం గ్రామస్థులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వారు ఆంగ్లంలో ప్రసంగించగా జీవన్ తెలుగులోకి అనువదించి గ్రామస్థులకు వివరించారు. గ్రామంలో 30 మంది బాలకార్మికులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని.. బడిలో ఉండాల్సిన పిల్లలు పొలంబాట పట్టారని.. వీరి తల్లిదండ్రులు మనసు మార్చుకుని బడికి పంపాలని సూచించారు. అంతకుముందు ఈ బృందం పత్తి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. గ్రామంలో తిరిగి బాలకార్మికుల తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రవిప్రకాశ్, సర్పంచి తిమ్మప్ప, ఎంపీటీసీ సభ్యుడు నర్సింహులు, సంస్థ మేనేజర్ మధులత, జీవన్, మనోహర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బాలకార్మికుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న జపాన్ బృందం

రెండో పెళ్లి వద్దన్నందుకు.. ఉరేసుకొని యువజంట ఆత్మహత్య

తిమ్మాజిపేట, న్యూస్‌టుడే : ఆ యువతీయువకులిద్దరు కొన్నేళ్ల పాటు ప్రేమించుకొన్నారు. అందులో యువకుడికి అప్పటికే వివాహమైంది. అయినా.. ప్రేమించిన యువతిని వదులకోకుండా ఆమెనూ పెళ్లి చేసుకోవాలని భావించాడు. దీనికి యువకుడి భార్య, కుటుంబసభ్యులు అభ్యంతరం తెలిపారు. ప్రేమించిన యువతిలేని జీవితాన్ని ఊహించడాన్ని కష్టంగా భావించిన ఆ యువకుడు.. తన ప్రేయసితో కలిసి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చివరికి ఆ యువజంట నాగరాజు(28, శృతి(20) జీవితం విషాదంతంగా ముగిసింది. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఇప్పపల్లి గ్రామ శివారులో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన నాగరాజుకు నాలుగేళ్ల క్రితం అదే గ్రామంలోని ఉమాదేవితో వివాహమైంది. వీరికి హృతిక్ అనే కుమారుడున్నాడు. ఇదిలా ఉండగా.. వివాహమైన కొన్ని రోజులకు నాగరాజు హైదరాబాద్‌కు వెళ్లి లింగంపల్లిలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తూ ఇంటికి ప్రతినెలా డబ్బును పంపిస్తుండే వాడు. ఈ క్రమంలో తూడుకుర్తి గ్రామానికి చెందిన, సమీప బంధువైన శృతి హైదరాబాద్‌లోని బీరంగూడలో ఉంటూ ప్రైవేటు సంస్థలో పనిచేస్తుండేది. అక్కడే నాగరాజు, శృతికి మధ్య పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. అప్పటికే వివాహమైన నాగరాజు.. శృతిని పెళ్లి చేసుకుంటానని భార్య, కుటుంబసభ్యులకు చెప్పాడు. ఈ నిర్ణయానికి భార్య ఉమాదేవి, కుటుంబసభ్యులు అడ్డుచెప్పారు. దీంతో ఈనెల 21వ తేదీ నుంచి నాగరాజు, శృతి కనిపించకుండా పోయారు. వీరికోసం ఇరువురి కుటుంబసభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. చివరికి తిమ్మాజిపేట సమీపంలోని ఓ చెట్టుకు ఇద్దరూ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బుధవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాలను కిందకు దింపి పూర్తి వివరాల సేకరించారు. అక్కడే నాగరాజు రాసిన లేఖ లభ్యమైంది. "అమ్మా, నాన్న.. నన్ను క్షమించమని అడిగే అర్హత నాకు లేదు, మీ కడుపుమాడ్చుకొని మరీ నన్ను చదివించారు. నాకు అప్పుడు మీ విలువ తెలియలేదు. నాకు కొడుకు పుట్టిన తరవాతే మీ విలువేంటో తెలిసింది. ఉమా నువ్వు అంటే నాకు ప్రాణం. నేను నిన్ను ప్రేమిస్తున్నా.. నన్ను క్షమించు, బాబును బాగాచూసుకో' అంటూ నాగరాజు లేఖలో రాశాడు. లేఖలో ఉన్న తల్లిదండ్రుల చరవాణి సంఖ్య ఆధారంగా పోలీసులు నాగరాజు, శృతి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. యువజంట ఆత్మహత్యపై కేసు నమోదు చేసుకొని మృతదేహాలను శవపంచనామా కోసం జడ్చర్ల ఆసుపత్రికి తరలించినట్టు హెడ్ కానిస్టేబుల్ నారాయణ తెలిపారు. ఆత్మహత్య చేసుకోవడానికి యువజంట వచ్చిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



చెట్టుకు వేలాడుతున్న యువజంట మృతదేహాలు



శృతి, నాగరాజు మృతదేహాలు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సీపీఎస్ రద్దే మా పంతం

- సెప్టెంబరు 1న సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు
- టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పింఛను పథకం) రద్దే తమ పంతమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవోస్)జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ క్లబ్‌లో టీజీవోస్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో కేంద్ర ప్రభుత్వం, 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీపీఎస్ విధానాన్ని ఆర్డినెన్స్ ద్వారా బలవంతంగా ఉద్యోగులపై రుద్దారని పేర్కొన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛను విధానం అమలు చేయాలని కోరుతూ.. సెప్టెంబరు 1న ఉద్యోగులు చేపట్టిన సామూహిక సెలవుకు టీజీవోస్ కేంద్ర కమిటీ నిర్ణయం మేరకు జిల్లాలోనూ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో జిల్లాల విభజన సందర్భంగా గతేడాది దసరా రోజున ఆర్డర్ టూ సర్వ్ పేరుతో ఉద్యోగులను ఇతర జిల్లాల్లో విధులు కేటాయించారని, అప్పటి నుంచి ఉద్యోగులు కుటుంబాలను వదిలి ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ విధానంలో సడలింపు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో ఉద్యోగులు అందుకునే మొట్టమొదటి పీఆర్‌సీ 2018 జులై అని ఆ పీఆర్‌సీ సకాలంలో అందేందుకు టీజీవోస్ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో టీజీవో అసోసియేషన్ భవన నిర్మాణం చేపడతామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఉద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బక్క శ్రీనివాసులు మాట్లాడుతూ. . రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం బంగారు తెలంగాణ సాధనకు ఉద్యోగులు, అధికారులు పూర్తిస్థాయిలో పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తున్నారన్నారు. చిన్న తప్పులు, పొరపాట్ల కారణంగా సస్పెండ్ అయిన అధికారులు, ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణాగౌడ్ మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణ ఉద్యోగులను ఎవరి ప్రాంతానికి వారిని కేటాయించడంతో పాటు ఆర్డర్ టూ సర్వ్‌ను సడలించాలన్నారు. సమావేశంలో టీజీవోస్ గౌరవ అధ్యక్షుడు ఎండీ. రవూఫ్, ఉపాధ్యక్షుడు జి.చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులు ఫర్కుందా తస్నీమ్, ఆర్‌జే సురేష్, మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ సిబ్బంది మూకుమ్మడి సెలవు

మహబూబ్‌నగర్ పట్టణం : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ చేపడుతున్న నిరసనలో భాగంగా బుధవారం జిల్లాపరిషత్తు, పంచాయతీరాజ్ సిబ్బంది ఈఈ అశోక్‌కు సెప్టెంబరు 1న సామూహిక సెలవు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం సీపీఎస్ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనర్సింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఉద్యోగులు రవీందర్‌గౌడ్, సత్యకృష్ణ, శారద, దివ్య పాల్గొన్నారు.

27న అండర్-19 క్రికెట్ జట్టు ఎంపిక

మహబూబ్‌నగర్ (క్రీడలు), న్యూస్‌టుడే : అంతర్ జూనియర్ కళాశాలల స్థాయి ఉమ్మడి జిల్లా అండర్-19 క్రికెట్ జట్టు ఎంపికను ఈ నెల 27న గద్వాల మినీ మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 సంఘం కార్యదర్శి పాపిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రికెటర్లు బోనఫైడ్, వయస్సు ధ్రువీకరణతో ఎంపికలకు హాజరుకావాలని సూచించారు. రాష్ట్రస్థాయి స్థాయి టోర్నీ సెప్టెంబరులో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

హిందీపై పట్టు సాధిస్తే ఉద్యోగ అవకాశాలు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : హిందీ భాషపై పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల హిందీ విభాగం సహాయ ఆచార్యులు డా.నరసింహారావు కల్యాణి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో 'హిందీ భాష - ఉపాధి అవకాశాలు' అనే అంశంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాష ద్వారా కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో అనువాదకులుగా, హిందీ అధికారిగా ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. పత్రిక రంగంలో వివిధ టి.వి.చానళ్లలో హిందిలో నిష్ణాతులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సహాయ ఆచార్యులు అపర్ణా చతుర్వేది మాట్లాడుతూ... హిందీ భాష జాతీయ సమైక్యతకు దోహదం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అధ్యాపకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

జిల్లా అధ్యక్షుడు మహేశ్

పాలమూరు, న్యూస్‌టుడే : ఇందిరా క్రాంతి పథంలో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఐకేపీ సీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేశ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ కూడలిలో ఐకేపీ వీవోఏలు 8వ రోజు చేపట్టిన సమ్మెలో బతుకమ్మలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేకేళ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గ్రామ ప్రాంతాలలో అర్హులైన వారికి అందించేలా కృషి చేస్తున్నామని, ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి పేదలకు సేవలు అందిస్తున్నామని అన్నారు. మండల మహిళా సమాఖ్యలో పని చేస్తున్న వీవోఏలు, కంప్యూటర్ సహాయకులు తదితర సిబ్బందికి ఎలాంటి వేతనాలు పెంచలేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం తెలంగాణ కూడలిలో మానవహారం నిర్వహించారు. బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ఫరూఖ్, కోశాధికారి కవిత, నాయకులు శంకర్, అలివేలమ్మ, రాము, రాజు, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, కృష్ణయ్య పాల్గొన్నారు.



తెలంగాణ కూడలిలో ధర్నా చేస్తున్న ఉమ్మడి జిల్లాల వీవోఏలు

26న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల సదస్సు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలోని భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు ఈ నెల 26వ తేదీన ఒక రోజు సదస్సు నిర్వహిస్తున్నట్లు భౌతికశాస్త్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శరత్‌కృష్ణ, ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంతి, విద్యుదయస్కాంతత్వం, విద్యుత్తు అనే అంశంపై శిక్షణ ఉంటుందన్నారు. సదస్సులో పాల్గొనే ఉపాధ్యాయులు 9441207571, 7386770945 నంబర్లకు సంక్షిప్త సందేశాలు పంపించాలని సూచించారు.

ఆర్టీసీ మెకానిక్‌లకు అత్యధిక మైలేజీ అవార్డులు



ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ రమణారావు నుంచి అవార్డులు అందుకుంటున్న మెకానిక్‌లు

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపోలో పనిచేసి బదిలీపై వెళ్లిన మెకానికల్ ఫోర్‌మెన్‌తో పాటు మరో నలుగురు మెకానిక్కులు, ఒక హెల్పర్‌కు అత్యధిక మైలేజీ అవార్డులు దక్కాయి. మోటారు వాహన కంపెనీ అశోక్ లీలాండ్ ఈ అవార్డులను ప్రదానం చేసింది. రాజధానిలోని ఆర్టీసీ కళాభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ రమణారావు ఈ అవార్డులను అందజేశారు. గత ఏడాది మహబూబ్‌నగర్ డిపోలో ఎంఎఫ్‌గా పని చేసిన నర్సప్ప, హెల్పర్‌గా పనిచేస్తున్న ఎం.కృష్ణయ్య, మెకానిక్‌లుగా పనిచేస్తున్న వెంకటయ్య యాదవ్, ఆంజనేయులు, రాఘవేందర్, హైమద్ అలీలు ఈ వార్డులు అందుకున్నవారిలో ఉన్నారు. బస్సు ఇంజిన్ 10 లక్షల కిలోమీటర్ల వరకు మంచి సామర్థ్యంతో పనిచేసేలా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడం ద్వారా వృత్తిలో సాంకేతిక పద్ధతులు అనుసరించినందుకు ఈ ఆరుగురు ఉద్యోగ, కార్మికులకు అవార్డులు దక్కినట్లు జిల్లా అధికారులు తెలిపారు. 2011 మొదలు 2017 మే మాసం వరకు ఈ ఆరేళ్ల కాలం బస్సు ఇంజిన్ల పని తీరును పరిగణలోకి తీసుకొని ఈ వార్డులు ఇచ్చామన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసమే టీ-మాస్

జిల్లా అధ్యక్షుడు జలజం సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న జలజం సత్యనారాయణ

పాలమూరు, న్యూస్‌టుడే : తెలంగాణ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం టీ-మాస్ పని చేస్తుందని తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) కమిటీ జిల్లా అధ్యక్షుడు జలజం సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని భావించిన ప్రజలకు తీవ్ర నిరాశే ఎదురయిందని అన్నారు. సమాజంలో 97 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంబీసీ కులాలకు చెందిన వారే ఉన్నారని, వారికి అన్ని రంగాల్లో నిరాశే ఎదురవుతోందన్నారు. రాజ్యాధికారం ఏడు శాతం ఉన్న ఉన్నత వర్గాల చేతుల్లో ఉందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయాన్ని అందించడానికే టీ-మాస్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సామాజిక న్యాయ సాధన కోసం ఏర్పడ్డ టీ-మాస్ మహావృక్షంలా పెరుగుతుందన్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకు అన్ని మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జలజం సత్యనారాయణ కన్వీనర్‌గా బూరుగుపల్లి చంద్రకాంత్, కమిటీ సభ్యులుగా రాయకంటి రాందాస్, విజయ్‌కుమార్, సింగిరెడ్డి పరమేశ్వర్, మంత్రి నర్సింహయ్య, వెంకట్రాములు, కుర్మయ్య, ఖమర్ అలీ, వీరాంజనేయులు, కురుమూర్తి, రాములు, వినోద్‌కుమార్, హజమ్మ, వెంకట్రామ్‌రెడ్డి, గులాంగౌస్, గోపాల్‌తో పాటు మరో 65మంది సభ్యులతో కమిటీ ఏర్పడింది.

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

జిల్లా కార్యాలయం :: వనపర్తి జిల్లా

టెండర్ ప్రకటన

నెం. PDS/Movt.2(8)/Stage-II/2017-18 తేది: 22.08.2017

వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు మరియు పానగల్ గోదాముల నుండి మండల స్థాయి గోదాముల పరిధిలోని చౌక ధరల దుకాణములకు ప్రజా పంపిణి బియ్యం, మధ్యాహ్న భోజన పథకం ద్వారా పంపిణి చేయబడుతున్న బియ్యం, గోధుమలు, పప్పులు, పంచదార, ఉప్పు మొదలగునవి మరియు ప్రభుత్వంచే నిర్ణయింపబడిన అన్ని రకాల సరుకులు రెండవ స్థాయి రవాణా చేయుటకు 2017–18 సంవత్సరంనకు అనగా 01.09.2017 నుండి 31.03.2018 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారముల విక్రయం	టెండర్లు ఫైల్ చేయుటకు చివరి తేది	టెండరు తెరచు తేది
తేది: 23.08.2017 ఉ॥ 11 గం.ల నుండి తేది: 29.08.2017 సా॥ 5.00 గం.ల వరకు జిల్లా మేనేజర్ తె.రా. పౌర సరఫరాల సంస్థ లి, వనపర్తి వారి కార్యాలయం నందు	తేది: 30.08.2017 మ. 2.00 గం.ల వరకు జిల్లా మేనేజర్ తె.రా పౌర సరఫరాల సంస్థ లి, వనరపర్తి వారి కార్యాలయం నందు	తేది: 30.08.2017 సా: 4 గం.లకు జిల్లా సంయుక్త కలెక్టర్, వనపర్తి గారి కార్యాలయం నందు

టెండరు ఫారం నియమ నిబంధనలు మరియు అగ్రిమెంటు నకలు కొరకు రూ.5000/– (రూ. ఐదు వేల రూపాయలు మాత్రమే) DISTRICT MANAGER, TSCSCL, WANAPARTHY పేరు మీద అకౌంట్ పేయి డిమాండ్ డ్రాఫ్ట్ D.D ద్వారా వనపర్తి లో చెల్లుబాటు అగునట్లుగా తీసుకొని వచ్చి కార్యాలయం పనిచేయు దినములలో జిల్లా మేనేజర్ తె.రా. పౌర సరఫరాల సంస్థ లి., వనపర్తి వారి కార్యాలయం నందు పొందవచ్చును.

సం/– జాయింట్ కలెక్టర్
మరియు పదవి రీత్యా కార్యనిర్వహణాధికారి, తె.రా. పౌరసరఫరాల సంస్థ, వనపర్తి జిల్లా



గృహ, వాహన అమ్మకం లేదా కొనుగోలు, ఉద్యోగ, వ్యాపార అవకాశాల కోసం

www.eenaduclassifieds.comలో లాగిన్ అవ్వండి...

ఉచిత ప్రకటన పొందండి

EENADU THE WAY CLASSIFIEDS

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సింగోటం.. నగదురహితంలో ఆదర్శం



- గ్రామ పంచాయతీలో రూ.కోట్లలో లావాదేవీలు
- సీఎస్‌సీ నిర్వాహకురాలు పద్మకు జాతీయ స్థాయి అవార్డు

డిజిటల్ ఇండియాలో భాగంగా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామ పంచాయతీకి అరుదైన గౌరవం దక్కింది. ఈ పంచాయతీలో కామన్ సర్వీస్ కేంద్రం (సీఎస్‌సీ) ద్వారా నగదు రహిత చెల్లింపులు రూ. కోట్లలో జరిగాయి. దీంతో నిర్వాహరాలు పద్మకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. ఈ నెల 22న దిల్లీలో కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆమెకు అవార్డుతో పాటు ల్యాప్‌టాప్, స్కూటీ (ద్విచక్ర వాహనం) అందజేసి ఘనంగా సత్కరించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే సింగోటం గ్రామ పంచాయతీ పలు రంగాల్లో ఆదర్శంగా నిలిచింది. వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం సాధించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం కొనసాగుతోంది. గతంలో ఆసరా పింఛన్లు, ఉపాధి పథకం కూలీలకు కూలి చెల్లింపులు బ్యాంకుల ద్వారా చెల్లించే వారు. దీంతో పింఛను లబ్ధిదారులు, ఉపాధి కూలీలు బ్యాంకుల దగ్గర గంటల తరబడి వరుసలో నిలబడుతూ ఇబ్బందులకు గురయ్యేవారు. సమయం కూడా వృథా అయ్యేది. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సింగోటం గ్రామ పంచాయతీ సర్పంచి వెంకటస్వామి, పాలక వర్గ సభ్యులు, జిల్లా కలెక్టర్ శ్రీధర్, నగదు రహిత లావాదేవీల సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ఏడాది ఫిబ్రవరిలో కామన్ సర్వీస్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఎస్‌బీహెచ్, ఎస్‌బీఐ ఇతర బ్యాంకు అధికారుల సహకారంతో నగదు రహిత చెల్లింపులకు శ్రీకారం చుట్టారు.

– న్యూస్‌టుడే, సింగోటం (కొల్లాపూరు)

గ్రామ ప్రజలకు అండగా సీఎస్‌సీ..

సింగోటం గ్రామ పంచాయతీ వనపర్తికు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉంది. గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) మాత్రమే ఉంది. గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు డబ్బు తీసుకోవడానికి ఆ ఒక్క బ్యాంకు దగ్గర వరుసలో నిలబడాల్సి వచ్చేది. సీఎస్‌సీ కేంద్రం ఏర్పాటుతో ఆ సమస్య తీరింది. రూ.100 నుంచి రూ.వేల వరకు నగదు రహిత లావాదేవీలు జరగడంతో సింగోటం పంచాయతీతో పాటు జావాయిపల్లి, మైలారం, తెల్లరాళ్లపల్లి, నర్సాయపల్లి, ఎత్తం, కొర్లకుంట, సమీప తండాల గిరిజనులు ఈ కేంద్రానికి వచ్చి డబ్బు తీసుకెళ్తున్నారు. బ్యాంకుల ఖాతాకు ఆధార్ నంబరు, ఖాతాదారుల వేలిముద్రలు అనుసంధానం చేస్తే సీఎస్‌సీ కేంద్రం ద్వారా ఎలాంటి కమీషన్ లేకుండా డబ్బు చెల్లిస్తున్నారు. దీనిద్వారా ప్రజలకు బ్యాంకుల చుట్టు తిరగాల్సిన శ్రమ తప్పింది. సమయం ఆదా అవుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు రూ.3.20 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయి. ఈ సేవలకు గాను ఈ ఏడాది జూన్‌లో జిల్లా కలెక్టర్ నుంచి కేంద్రం నిర్వాహకురాలు పద్మ అవార్డు కూడా అందుకొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సింగోటంలో సీఎస్‌సీ సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డు ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ డిజిటల్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా సింగోటం గ్రామ పంచాయతీ సీఎస్‌సీ కేంద్రం పని చేయడంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత సంతరించుకుంది. నగదు రహిత లావాదేవిల ద్వారా ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచి వెంకటస్వామి చెప్పారు.



సింగోటం గ్రామంలో సీఎస్‌సీ ద్వారా చేస్తున్న చెల్లింపులు

ఎంతో సంతోషంగా ఉంది..

నగదు రహిత లావాదేవీల చెల్లింపులో నేను పని చేస్తున్న సీఎస్‌సీకి జాతీయ స్థాయి అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకురాలు పద్మ చెప్పారు. మొదట్లో రూ.వేల చెల్లింపులతో కేంద్రం ప్రారంభించామని.. నేడు రూ.కోట్లకు చేరుకుందని తెలిపారు. ఉపాధి కూలీలు, ఆసరా పింఛనుల లబ్ధిదారులు, గ్రామీణ రైతులు, బ్యాంకు ఖాతాదారులకు, భవన నిర్మాణ కార్మికులకు తమ కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. నగదు రహిత లావాదేవీలకు ఎలాంటి కమీషన్ తీసుకోవడం లేదని పద్మ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో సత్కారం తనకు మరింత బాధ్యత పెంచిందని అన్నారు.

ఉద్యాన స్ఫూర్తి.. పర్యటక కీర్తి

వనపర్తి జిల్లా కేంద్రానికి ప్రత్యేక ఆకర్షణగా వివిధ హంగులతో తీర్చిదిద్దుతున్న పర్యావరణ ఉద్యానవనం చూపరులను బాగా ఆకట్టుకుంటోంది. జిల్లా కేంద్రం సమీపంలోని పాలకేంద్రాన్ని అనుసరించి తిరుమలయ్యగుట్ట అటవీ స్థలంలో ఈ ఉద్యానవనాన్ని అటవీశాఖ అధికారులు అందంగా తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థులు, యువత, ఉద్యోగులు తదితర వర్గాల వారు ఇప్పటికే ఈ ఉద్యానవనాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

- ప్రారంభానికి సిద్ధం చేస్తున్న అధికార యంత్రాంగం
- ఊపందుకున్న అభివృద్ధి పనులు
- రూ.2 కోట్లతో 125 ఎకరాల్లో ఏర్పాటు

అందంగా.. ఆకర్షణీయంగా..

పర్యావరణ ఉద్యానవనాన్ని చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. 3 కి.మీ. మేర మట్టితో ప్రజల సౌకర్యార్థం నడకదారి నిర్మించారు. ఉద్యానవనంలో ఒక పగోడ ఏర్పాటు చేశారు. పిల్లలకు ఆట వస్తువులను ఇందులో ఉంచారు. దీన్ని చిన్నారుల పార్కుగా తీర్చిదిద్దారు. సహజసిద్ధ కాలువ, కార్తీకవనం, రాశివనం, నక్షత్ర వనం, గులాబీవనం, కూర్చోవడానికి వీలుగా పలు బెంచీలు, వివిధ రకాల పూలమొక్కలతో తీర్చిదిద్దారు. ముఖద్వారాన్ని మొదలుకొని ఉన్న ప్రహరీకి ఆకట్టుకునేలా బొమ్మలను వేశారు. ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను సైతం అటవీ సంపదను తలపించేలా తీర్చిదిద్దారు.



ఉద్యానవనంలో పగోడ

జిల్లా కలెక్టర్ చొరవ..

విభిన్న వసతులతో రూపుదిద్దుకుంటున్న ఈ ఉద్యానవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి ఆదేశానుసారం ఉద్యానవనానికి సంబంధించిన పలు పనులు ఊపందుకున్నాయి. పట్టణాన్ని అనుసరించి ఉన్న తిరుమలయ్యగుట్ట ప్రాంతంలోని 125 ఎకరాలలో సుమారు రూ.2 కోట్లు వెచ్చించి జిల్లావాసుల సౌకర్యార్థం విభిన్న అంశాలతో పర్యావరణ ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



ముఖద్వారం



ఏర్పాటు చేసిన రాశీవనం

ఏర్పాటు ఇలా..

పట్టణ ప్రాంతాలను అనుసరించి ఉన్న అటవీ ప్రాంతాలను పట్టణవాసుల సౌకర్యార్థం పర్యావరణ ఉద్యాన వనాలను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు రెండేళ్ల కిందట ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతోపాటు వనపర్తి ప్రాంతంలోనూ ఉద్యానవనాన్ని తీర్చిదిద్ది ప్రజలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. వనపర్తి ప్రాంతంలో రూ.2కోట్లు అవసరమవుతాయని భావించారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడ దీని ఏర్పాటుకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్‌లో గతంలోనే ఉద్యానవనం పూర్తికాగా.. వనపర్తిలో మాత్రం పనులు నత్తనడకన సాగేవి. జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి ప్రత్యేక చొరవ చూపడంతో ఇటీవల పనులు వేగవంతమయ్యాయి. ఇందుకు సంబంధించి ఈ ప్రాంతంలో రూ.2కోట్లతో ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సుమారు రూ.60-70 లక్షలతో వివిధ పనులను చేపట్టారు. ఇక్కడ పలు పనులను పూర్తి చేయడంతో ఈ ఉద్యానవనం అబ్బురపరుస్తోంది. ఈ ప్రాంత వాసులు పలువురు ఉదయం, సాయంత్రం వేళల్లో వెళ్లి సేద తీరుతుండడంతోపాటు ఉద్యానవనాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇందులో యోగా కేంద్రం ఏర్పాటుకు, వివిధ ఔషధ మొక్కల పెంపకానికి తగిన చర్యలు తీసుకున్నారు. ఈ ఉద్యానవనాన్ని మరింత అభివృద్ధి పర్చాల్సిన అవసరం ఉంది. కేటాయించిన నిధులతో వివిధ పనులను చేపట్టారు. మరిన్ని పనులను చేపట్టాల్సి ఉంది. ఈ పనుల కోసం ఈ ఏడాది మార్చి-ఏప్రిల్ నెలలోనూ దానికి అవసరమయ్యే నిధుల మంజూరుకు అటవీశాఖాధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

పట్టణానికే అందం..



వనపర్తి ప్రాంతంలో చేపడుతున్న పర్యావరణ ఉద్యానవనం జిల్లా కేంద్రానికే అందాన్ని, ఆహ్లాదాన్ని తెచ్చిపెట్టనుంది. ఇలాంటి ఉద్యానవనం ఏర్పాటు కావడం ఈ ప్రాంత ప్రజలకే గర్వకారణం. భవిష్యత్తులో సందర్శకుల కేంద్రంగా మారే అవకాశముంది. అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది.

\- ఎం.మద్దిలేటి, ఉద్యోగి

మంచి నిర్ణయం..



పర్యావరణ ఉద్యానవనాన్ని చేపట్టడం మంచి కార్యక్రమం. పట్టణాన్ని ఆనుకొని అటవీ ప్రాంతం ఉండడం, ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయడంతో అటవీ సంపద పెంపొందే అవకాశమూ ఉంది.

\- ఆశన్న, పట్టణవాసి

ఆనందాన్నిస్తోంది..



ఇక్కడ ఏర్పాటవుతున్న ఉద్యానవనం ఆనందాన్నిస్తోంది. విద్యార్థులకనుకూలంగా చిన్నారుల పార్కును ఏర్పాటు చేశారు. వివిధ రకాల ఆటవస్తువులు ఆడుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. ఇక్కడ ఉన్న ఆటవస్తువులకుతోడూ మరికొన్ని కొత్త వస్తువులను, అవసరమైనన్ని ఏర్పాటు చేయాలి.

\- ప్రసన్న, విద్యార్థిని

ప్రలకు ఉపయోగపడేలా...

ప్రజలకు ఉపయోగపడాలన్న లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో పర్యావరణ ఉద్యానవనాన్ని తీర్చిదిద్దుతున్నాం. అన్ని హంగులతో ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు అందించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉద్యానవనం ఏర్పాటులో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. భవిష్యత్తులోనూ దీన్ని మరింతగా అభివృద్ధి చేస్తాం..

\- ప్రకాష్, వనపర్తి డీఎఫ్‌వో

పర్యావరణ ప్రేమికుడు

ఆయనో ఉపాధ్యాయుడు.. పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో పాటుపడుతున్నారు. విద్యార్థులకూ దానిపై అవగాహన కల్పిస్తున్నారు. వినాయక ఉత్సవాల్లో మట్టితోనే తయారు చేస్తూ పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. వినాయక చవితి వచ్చిందంటే చాలు యువకులు, పెద్దలు, మహిళల్లో భక్తిభావం ఉప్పొంగుతుంది. పట్టణాలు, గ్రామాల్లో ప్రతిష్ఠించే విగ్రహాల్లో అధికంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయాను చేసేవే ఉంటున్నాయి. అవి వాతావరణానికి హాని కలిగించే విషయాన్ని పట్టించుకోవడం లేదు. పర్యావరణ ప్రేమికులు, విద్యావంతులు, మేధావులు దీనిపై ఆందోళన చెందుతున్నారు. ఈ కోవలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొన్నేళ్లుగా మట్టి విగ్రహాలనే తయారు చేస్తూ ఆటు భక్తిభావాన్ని ఇటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు.

\- న్యూస్‌టుడే, వనపర్తి గ్రామీణం

- విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్న వైనం
- పన్నెండేళ్లుగా మట్టితో వినాయక, దేశ నాయకుల విగ్రహాలు



మట్టితో వినాయకుడి విగ్రహాన్ని తయారు చేస్తున్న శ్రీనివాసులు



మట్టితో తయారు చేసిన దేశ నాయకుల విగ్రహాలు

ఉచితంగా పంపిణీ..

వనపర్తి మండలంలోని చిట్యాల తూర్పుతండా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు మట్టి విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తనవంతు ప్రాత పోషిస్తున్నారు. పన్నెండేళ్లుగా మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. విద్యార్థులతోనూ మట్టితోనే తయారు చేయిస్తున్నారు. ఇలా ఆయనతోపాటు విద్యార్థుల చేతుల్లో ప్రాణం పోసుకున్న మట్టి విగ్రహాలను తయారు చేసి తండావాసులకు ఉచితంగా అందిస్తున్నారు. అంతేకాకుండా శాస్త్రవేత్తలు, దేశ నాయకుల జయంతి వేడుకల సందర్భంగా గాంధీ, నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్, అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే, మదర్‌థెరెసా, శ్రీనివాస రామానుజన్, సీవీ రామన్, అబ్దుల్‌కలాం, ఆచార్య జయశంకర్ మట్టి విగ్రహాలను తయారు చేశారు. వాటిని పాఠశాలలో భద్రపరిచారు.

జీవకోటికి ప్రమాదం జరగొద్దు..



పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్నా. ఎంతో కాలంగా ఎందరో పర్యావరణాన్ని పాడు చేస్తున్నారు. ఇలాగే పర్యావరణాన్ని వదిలిస్తే జీవకోటికి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా. యువ, విద్యార్థులు, నాయకులు పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలి.

\- శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు

ఆత్మవిశ్వాసమే ఆయుధం



జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో సాధించిన జ్ఞాపికతో శ్రీకాంత్

జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పీటీజీ విద్యార్థి ప్రాతినిధ్యం

ఆత్మ విశ్వాసమే ఆయుధంగా నల్లమల గిరిజన విద్యార్థి క్రీడల్లో రాణిస్తున్నాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆ క్రీడాకారుడికి చిన్నప్పటి నుంచే ఆటలంటే ప్రాణం. పీటీజీలో చేరాక తనకిష్టమైన క్రీడల్లో మెరుగులు దిద్దుకొన్నాడు. కబడ్డీలో జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించి సత్తాచాటాడు. అచ్చంపేట మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం మన్నెవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఘనత ఇది.

న్యూస్‌టుడే, మన్ననూర్

తల్లిదండ్రులు నిరుపేదలు. ఏరోజు కష్టం చేస్తే ఆ రోజు ఇల్లు గడుస్తుంది. అలాంటి కుటుంబంలో జన్మించిన శ్రీకాంత్‌కు ఆటలంటే ప్రాణం. ప్రాథమిక విద్య గ్రామంలోనే పూర్తిచేసి.. 6వ తరగతి నుంచి అమ్రాబాద్ మండలం మన్ననూరులోని ఆదివాసీ గురుకుల విద్యాలయం (పీటీజీ)లో చదువుతున్నాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతూ క్రీడల్లోనూ రాణిస్తున్నాడు. పీటీజీలో క్రమశిక్షణ జీవితం అతడిని క్రీడల్లో రాటుదేలేలా చేసింది. ఇక్కడ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుండటంతో కబడ్డీలో ప్రవేశం పొంది పీఈటీ సహకారంతో మెలకువలు నేర్చుకొన్నాడు. ఇక్కడ ఇచ్చే ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకొంటూ మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి పోటీల వరకు ఎదిగారు. రాష్ట్ర ఉన్నతాధికారులతో మన్ననలు అందుకుంటున్నాడు. గతేడాది మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. అక్కడి నుంచి హైద్రాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికై ప్రతిభ చాటాడు. అతడి ప్రతిభను గుర్తించిన క్రీడాధికారులు గతేడాది చివరలో దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం కల్పించారు. ఆ పోటీల్లో మహారాష్ట్ర జట్టుపై విజయం సాధించి రాష్ట్రజట్టు రెండో స్థానంలో నిలవడంలో శ్రీకాంత్ కృషి ఎంతో ఉంది. తనకు క్రీడా పాఠశాలలో శిక్షణ ఇప్పించాలని, ప్రో కబడ్డీలో రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నానని చెబుతున్నాడు శ్రీకాంత్. పీటీజీలో క్రమ శిక్షణతో పాటు చదువు, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తుండటంతోనే తాను కబడ్డీలో రాణిస్తున్నాని చెప్పారు.

అన్నదాన శ్రామికుడు

న్యూస్‌టుడే, ఖిల్లాగణపురం

అన్నదానం.. మహాదానం అని భావించిన ఓ వ్యక్తి నిస్వార్థంతో ఎంతోమంది నిరుపేదలకు పట్టెడన్నం పెడుతున్నారు. ఖిల్లాగణపురం మండల కేంద్రానికి చెందిన కమ్మరి గోపి(గోపాల్) వెల్డర్‌గా శిక్షణ పొంది కొన్నేళ్ల కిందట సొంతంగా ఒక వెల్డింగ్ దుకాణాన్ని ప్రారంభించి జీవనోపాధిగా మల్చుకున్నారు. కుటుంబసభ్యుల ఆదరణకు నోచుకోని పలువురు వృద్ధులు భిక్షాటన చేస్తుండగా చూసి చలించిపోయారు. వారికి ఏదైనా సాయం చేయాలనే ఆలోచనతో అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు భక్తిభావం తోడుకావడంతో గ్రామ శివారులోని శ్రీవీరభద్రస్వామి ఆలయం వద్ద అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమానికి 2015 ఏప్రిల్‌లో శ్రీకారం చుట్టారు. రూ.30 వేల సొంత ఖర్చుతో మొదటిసారి చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి మంచి ఆదరణ వచ్చింది. దీంతో తను సంపాదించిన మొత్తంలో ప్రతినెలా అన్నదాన కార్యక్రమానికే మూడో వంతు ఖర్చు చేస్తున్నారు. కొందరు దాతలూ చందాలు అందిస్తూ దోహదపడుతున్నారు.

పచ్చదన ప్రేమికుడు..: మొక్కల పెంపకంతో ఆహ్లాద వాతావరణం నెలకొల్పాలని 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన వనయజ్ఞం కార్యక్రమాన్ని గోపి స్ఫూర్తిగా తీసుకున్నారు. వెంటనే రూ.7 వేలతో గులాబీ, మందారం, మల్లెలు, రోజా, బంతి, గోరింటాకు తదితర 15 రకాలైన 150 పైగా మొక్కలను మైనార్టీ ఆంగ్ల, తెలుగు మాధ్యమ కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు ఉచితంగా అందించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో చదువుతున్న తల్లి, తండ్రి లేని 70 మంది విద్యార్థినులను గుర్తించి వారికి ఒక్కో జత చొప్పున దుస్తులు అందించి ఉదారతను చాటుకున్నారు. క్రీడల్లో సైతం రాణిస్తున్న విద్యార్థినులకు సామగ్రిని అందించారు. ప్రతిభ కనబర్చిన వారికి నగదుతోపాటు వెండి బహుమతులు, నిరుపేద విద్యార్థులకు 300 నోట్‌పుస్తకాలు, పెన్నులు అందించి ప్రోత్సాహమందిస్తున్నారు. జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో 60 మంది ఒకేచోట కూర్చొని చదువుకునేందుకు రౌండ్‌టేబుల్‌ను ఉచితంగా తయారు చేసిచ్చారు.



అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

భక్తిభావంతో కార్యక్రమాలు.. : ఆధ్యాత్మిక భావంతో శ్రీవీరభద్రస్వామి ఆలయం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. గట్టుపైనున్న ఆలయానికి రహదారి ఏర్పాటులో భాగంగా మెట్లపై పడిన బండరాళ్లను తొలగించడానికి రూ.70 వేల వరకు ఖర్చుకాగా.. ఆలయ ధర్మకర్తలు, భార్యాభర్తలైన నాగభూషణం, విద్యాదేవి సహకారమూ తోడైంది. మహాశివరాత్రి రోజున శివపార్వతీల కల్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. నిరుపేదలైన 50 మంది వృద్ధ మహిళలకు చీరలు, 25 మందికి పంచెలు పంపిణీ చేశారు. వృద్ధులు, నిరుపేదలను తీర్థయాత్రలకు తీసుకెళ్లారు.



పేదలకు నిస్వార్థంగా సేవ చేయాలనే..: మా అమ్మానాన్నలు కమ్మరి బ్రహ్మయ్య, లలితమ్మ కులవృత్తినే జీవనాధారంగా చేసుకునే జీవనం సాగించారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న నేను సైతం చిన్నప్పట్నుంచీ కష్టపడే మనస్తత్వంతోనే పెరిగాను. సంపాదించిన దాంట్లో కొంతైనా నిరుపేదలకు నిస్వార్థంతో సేవచేయాలని ఆకాంక్ష ఉండేది. దైవసంకల్పం తోడుకావడంతో సేవలు అందిస్తున్నా.

\- కమ్మరి గోపి, దాత

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...

చుకుచుకు కాదు... రయ్ రయ్!



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్‌ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.




పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు


– గౌతమ బుద్ధుడు




రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?










నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్



కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V☐☐	5. పెళ్లి	V☐☐
2. గెలుపు	V☐☐	6. అమ్మకం	V☐☐
3. ఖరీదు	V☐☐	7. నమ్మకం	V☐☐
4. ఆశ్చర్యం	V☐☐	8. పద్ధతి	V☐☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు



గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6



గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



ధన్వాడ ఎస్సీ వసతి గృహం

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు పదేళ్లుగా కాస్మోటిక్ ఛార్జీలు పెరగడం లేదు. ప్రస్తుతం నెలకు అందజేస్తున్న రూ. 62 ఏమూలకు సరిపోవడం లేదు. మార్కెట్‌లో పెరిగిన ధరలు, విద్యార్థి వ్యక్తిగత స్వచ్ఛత అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఛార్జీలను పెంచుతున్నట్లు రెండేళ్లుగా పాలకులు చెబుతూ వస్తున్నారు. కాని ఆచరణలో అమలు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.ఈక్రమంలో దుస్తులు ఉతికేందుకు సబ్బులు కొనలేని దుస్థితి , పెరిగిన జుట్టును కత్తిరించుకోలేని దైన్యం నెలకొనడంతో పాటు వ్యక్తిగత శుభ్రతకు దూరమవుతున్నారు. – న్యూస్‌టుడే, ధన్వాడ

మొత్తం వసతిగృహాలు 198

విద్యార్థులు 20,000

మాసిన దుస్తులు.. పెరిగిన జుట్టు..

పదేళ్లుగా పెరగని కాస్మోటిక్ ఛార్జీలు

వసతి గృహాల్లో కరవైన శుభ్రత

ఆందోళనలో విద్యార్థులు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 198 వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఎస్సీ వసతి గృహాలు 102 ఉండగా బీసీ వసతి గృహాలు 62 ఉన్నాయి..ఎస్టీ వసతి గృహాలు 34 ఉన్నాయి. వీటన్నింటిలో 20 వేల వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను వసతి గృహాల్లో వదిలిపెట్టి ఎందరో తల్లిదండ్రులు పొట్ట కూటి కోసం వలస వెళ్లారు. దీంతో పిల్లల అవసరాలను తీర్చే వారు లేకుండా పోయారు. కనీసం పళ్ల పొడి కొనుగోలుకు కూడా చేతిలో చిల్లిగవ్వ ఉండటం లేదు. మంచి సబ్బుతో స్నానం చేయలేకపోతున్నారు. తల వెంట్రుకలు కత్తిరించుకునేందుకు రూ.12 మాత్రమే ఇస్తున్నారు. దుస్తులు ఉతుక్కోవడానికి అవసరమగు సబ్బు కోసం నెలకు రూ. 5 ఇస్తున్నారు. వీటన్నింటి కారణంగా శుభ్రతకు దూరమై గజ్జి, తామర లాంటి వ్యాధులకు గురవుతున్నారు



జుట్టు కత్తిరింపునకే సరిపోవు ..: ప్రస్తుతం నెలకు అందజేస్తున్న రూ. 62 తల వెంట్రుకల కత్తిరింపునకు కూడా సరిపోవడం లేదు. దీని వల్ల సబ్బులు, పేస్ట్, బ్రష్, పౌడర్, నూనె లాంటి వస్తువులు కొనుగోలు చేయలేకపోతున్నాం. ఫలితంగా గజ్జి, తామర, దురద లాంటి వ్యాధులు వస్తున్నాయి.. కనీసం ప్రతి నెలా రూ. 150 ఇస్తే బాగుంటుంది.

– తిరుపతి, పదో తరగతి, ఎస్సీ వసతి గృహం, దన్వాడ



సామగ్రి ప్రభుత్వమే అందజేయాలి..: కాస్మోటిక్ ఛార్జీల రూపంలో డబ్బు బదులుగా విద్యార్థికి అవసరమగు సామగ్రిని ప్రభుత్వమే అందజేయాలి. ప్రస్తుతం ఈ విధానాన్ని ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయాల్లో అమలు చేస్తోంది. ఇక్కడ మూడు నెలలకో సారి వస్తువులు సరఫరా చేస్తున్నారు. ఇదే విధానాన్ని మాకు వర్తింపజేయాలి.

– రాజు , ఎస్సీ వసతి గృహం విద్యార్థి , ధన్వాడ

ప్రతిపాదనలు పంపించాం..

కాస్మోటిక్ ఛార్జిలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.. ప్రస్తుతం ఉన్న ధరలకు ఇస్తున్న డబ్బు సరిపోవడం కష్టమే..ఛార్జీల పెంపుపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. విద్యార్థుల వివరాలు పంపించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.. వాటిని పంపించాం..

– విజయకుమార్, సాంఘిక సంక్షేమాధికారి, మహబూబ్‌నగర్

అడ్డుగా ఉన్నాడని అంతమొందించారు

మిడ్జిల్, న్యూస్‌టుడే : భూ వివాదంలో అడ్డుగా ఉన్నాడని తోడబుట్టిన అన్ననే పథకం ప్రకారం తమ్ముడు దారుణంగా హత్యచేసి తప్పించుకునేందుకు కుట్ర పన్నాడని జడ్చర్ల సీఐ రవీందర్‌రెడ్డి చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని ఠాణాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొత్తూర్‌కు చెందిన ఆంజనేయులు హత్య జరిగిన తీరును ఆయన వివరించారు. ఈనెల 14న రాత్రి పొలానికి వెళ్లిన ఆంజనేయులు తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపడుతున్న సమయంలో గ్రామశివారులోని దుందుభి వాగులో మృతదేహం కనిపించింది. ఈ క్రమంలో దర్యాప్తు ముమ్మరం చేయగా దారుణంగా హత్య చేశారన్న సమాచారంతో విస్తృతంగా గాలించగా బుధవారం మండల పరిధిలోని రాణిపేట స్టేజీ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఆంజనేయులు తమ్ముడు శ్రీశైలంను విచారించగా వాస్తవాలు వెలుగు చూశాయని తెలిపారు. భూ పంపకాల విషయంలో ఏడాది కాలంగా ఇద్దరి మధ్య వివాదం జరుగుతుందని.. ఇటీవల పంపకాలు జరిగినా 13 కుంటల భూమి విషయంలో ఇరువురు ఘర్షణ పడ్డారన్నారు. మృతుడు ఆంజనేయులుకు అదనంగా 13 కుంటల భూమి ఉండగా ఇవ్వాలని చెప్పినా అంగీకరించకపోవడం, బోరుబావుల వద్ద జరుగుతున్న వివాదాలు రోజురోజుకు తీవ్రస్థాయికి చేరుకోవడంతో అన్నను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో హత్య చేయాలని నిర్ణయించుకోగా 14న బోనాల ఉత్సవాలు ఉండడంతో రాత్రి 10 గంటల తర్వాత పొలం వద్దకు వెళ్తున్న ఆంజనేయులును పథకం ప్రకారం బోరుబావి వద్ద మారణాయుధాలతో హత్య చేసి అనంతరం గ్రామానికి చెందిన విష్ణు, పాండు సాయంతో మృతదేహాన్ని దుందుభి వాగులో పడేశారన్నారు. దర్యాప్తులో నిందితుడు వాస్తవాలను చెప్పడంతో పాటు హత్య చేసినట్లు అంగీకరించడంతో కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండు తరలిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్సై సైదులు, ఏఎస్సై జహంగీర్, సిబ్బంది రాజు, రామస్వామి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



నిందితులతో సీఐ, ఎస్సై, సిబ్బంది

15 క్వింటాళ్ల చౌక బియ్యం పట్టివేత



పాత గంజ్‌లో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు, పక్కన డ్రైవరు

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : నారాయణపేట డివిజన్ కేంద్రంలోని పాత గంజ్‌లో విజిలెన్స్ అధికారులు 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన విజిలెన్స్ బృందం ఎస్పీ విశ్వనాథ్ బృందం ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. పాత గంజ్‌లో దామరగిద్దకు చెందిన బియ్యం వ్యాపారి తన వాహనంలో రేషన బియ్యాన్ని లోడ్ చేసే సమయంలో విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌర సరఫరాల గోదాంకు తరలించారు. బియ్యం తరలించే వాహనాన్ని సీజ్ చేసి పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దామరగిద్ద మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన నారాయణ, నర్సింహులపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ బృందం ఎస్పీ విశ్వనాథ్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం సరిహద్దు కావడంతో అక్రమంగా రేషన్ బియ్యాన్ని గుర్మిట్కల్‌కు తరలిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు రాములు, మహమూద్ పాషా, వేణుగోపాల్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి



శ్రీనివాసులు మృతదేహం

రేవల్లి, న్యూస్‌టుడే : విద్యుత్తు నియంత్రిక వద్ద ఫ్యూజులను వేయడానికి వెళ్లి శ్రీనివాసులు అనే రైతు విద్యుదాఘాతానికి గురై మరణించిన సంఘటన మంగళవారం రాత్రి 10 గం.ల సమయంలో రేవల్లిలో జరిగింది. సంఘటన గురించి గ్రామస్థులు తెలిపిన వివరాలు.. వరిపైరుకు నీరు పెట్టడానికి శ్రీనివాసులు అనే రైతు శేఖర్‌రెడ్డి అనే మరో రైతుతో కలిసి పొలం వద్దకు వెళ్లాడు. మోటారు ఆన్‌చేయగా అది పనిచేయలేదు. విద్యుత్తు సరఫరా కావడం లేదని తెలుసుకొని పక్కనే ఉన్న నియంత్రిక వద్దకు వెళ్లారు. నియంత్రిక వద్ద ఫ్యూజులు పోయినట్లు గుర్తించారు. ఫ్యూజులు వేసే క్రమంలోనే శ్రీనివాసులు విద్యుదాఘాతానికి గురై కిందపడి అక్కడికక్కడే చనిపోయాడు. శేఖర్‌రెడ్డి గ్రామంలోని శ్రీనివాసులు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు జరిగిన విషయాన్ని తెలిపారు. శ్రీనివాసులుకు భార్యతోపాటు ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలున్నారు. భార్య ఫిర్యాదు మేరకు సంఘటనపై కేసు నమోదు చేసి మృతదేహానికి రేవల్లి ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించి కటుంబ సభ్యులకు అప్పగించామని పోలీసులు తెలిపారు.

మల్కపూర్‌లో యువకుడు..



శ్రీశైలం మృతదేహం

కోయిలకొండ, న్యూస్‌టుడే : మండలంలోని మల్కపూర్ గ్రామానికి చెందిన యువకుడు తాగునీటి కోసం వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన బుధవారం చోటు చోసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన శ్రీశైలం(22) పశువులను మేపడానికి ఉదయం పొలం వద్దకు తీసుకెళ్లాడు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో దాహం వేయడంతో నీళ్లు తాగడానికి పక్కనే ఉన్న కిష్టంపల్లి వెంకటయ్య పొలంలోని బోరు వద్దకు వెళ్లి స్టాటర్ స్విచ్ వేయడానికి ప్రయత్నిస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమీపంలో గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

పాముకాటుతో రైతు మృతి

కొతలాబాద్ (కోయిలకొండ), న్యూస్‌టుడే : మండలంలోని కొతలాబాద్ గ్రామానికి చెందిన రైతు పాముకాటుతో మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కొతలాబాద్ గ్రామానికి చెందిన రాంరెడ్డి(35) మంగళవారం రాత్రి భోజన అనంతరం పొలంలో సాగు చేస్తున్న పంట అడవి జంతువుల బారిన పడకుండా కాపలా కోసం వెళ్లి అక్కడే నిద్రపోయారు. నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురయ్యారు. ఉదయం ఇంటికి వచ్చి అపస్మారక స్థితిలో పడిపోయాడు. పాముకాటుకు గురయ్యారని గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

పురుగు మందు తాగి రైతు ఆత్మహత్య



హర్యానాయక్ (పాతచిత్రం)

అడ్డాకుల, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం తిమ్మాయపల్లి తండాలో రైతు పాత్లావత్ హర్యానాయక్ (50) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన హర్యానాయక్ తనకున్న మూడు ఎకరాల పొలంలో మొక్కజొన్న పంట సాగు చేశాడు. పంటలకు చేసిన అప్పులతో పాటు గతంలో చేసిన అప్పులు ఎక్కువ కావటంతో మనస్థాపానికి గురయ్యాడు. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగాడు. ఆలస్యంగా గమనించిన కుంటుంబ సభ్యులు అడ్డాకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. హర్యానాయక్‌కు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు.

ఉరేసుకొని యువకుడు..



గోపికృష్ణ మృతదేహం

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : ఉరేసుకొని యువకుడు మృతిచెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పట్టణ ఎస్సై శ్రీనివాస్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని వేణుకాలనీకి చెందిన మహేష్, ప్రణితలకు ఇద్దరు సంతానం. మొదటి కుమారుడైన గోపికృష్ణ(22) బీఎస్సీ అగ్రికల్చర్ మూడోసంవత్సరం బెంగళూరులో చదువుతున్నాడు. వారం రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. కుటుంబసభ్యులు మంగళవారం రాత్రి చదువుకోమని మందలించగా మనస్థాపానికి గురై బుధవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరులేని సమయంలో పంకాకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం. మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి మున్ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్తింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


చేపల చెరువులను పరిశీలిస్తున్న హరీశ్వర్‌రెడ్డి, వెంకటపతి రెడియార్

ఆక్వాఫోనిక్స్ విధానాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలి

బాలానగర్, న్యూస్‌టుడే : ఆధునిక వ్యవసాయ విధానంలో భాగంగా ఆక్వాఫోనిక్స్ విధానం ద్వారా తక్కువ విస్తీర్ణం, తక్కువ నీటి వినియోగంతో చేపల పెంపకం ప్రక్రియను దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని.. ఈ విధానాన్ని ప్రతి రైతుకూ పరిచయం చేయాలని వ్యవసాయశాఖలో కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మశ్రీ అవార్డును అందుకున్న పాండిచ్చేరికి చెందిన రైతు వెంకటపతి రెడియార్ అన్నారు. మండల పరిధిలోని గుండేడు శివారులోని రైతు విశ్వనాథరాజు వ్యవసాయ క్షేత్రాన్ని వెంకటపతి రెడియార్, పరిగి మాజీ శాసనసభ్యుడు హరీశ్వర్ రెడ్డి, పుదుచ్చేరికి చెందిన ఉద్యానవనశాఖ ఏడీ జయశంకర్ తదితరులు బుధవారం సందర్శించారు. తక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన చేపల చెరువులను వారు పరిశీలించారు. చేపల వ్యర్థాలతో కూడిన నీటితో ఆకుకూరలు, కూరగాయల తోటలను సాగుచేస్తున్న విధానాన్ని రైతు విశ్వనాథరాజు వారికి వివరించారు. దీంతో సాగు వ్యయం తగ్గడంతో పాటు నాణ్యమైన, పౌష్టికరమైన దిగుబడులను సాధిస్తున్నట్లు తెలిపారు. వెంకటపతి రెడియార్ మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులను అధికంగా వాడటంతో పొలాల్లో చీడపురుగులకు బదులుగా రైతులు మృత్యువాత పడుతున్నారన్నారు. అంటుకట్టే విధానం ద్వారా పాండిచ్చేరిలో 300 రకాల కనకాంబరం పూల మొక్కలను, మూడేళ్లపాటు దిగుబడులిచ్చే వంగ, టమాట, మిరప తోటలను సాగుచేసినట్లు తెలిపారు. మాజీ శాసనసభ్యుడు హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయంలో అధిక దిగుబడులను ఇచ్చే వంగడాలను తీసుకురావాలని, వ్యవసాయ విధానాల్లోనూ గణనీయమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశ్వనాథరాజు వ్యవసాయ క్షేత్రంలో చేపడుతున్న ఆధునిక వ్యవసాయ విధానాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. పుదుచ్చేరిలోనూ ఈ తరహా వ్యవసాయ విధానాలను అవలంభిస్తామని ఉద్యానవనశాఖ ఏడీ జయశంకర్ అన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు', జస్ట్ ఎ మినిట్ 'క్యాప్సికం ఫ్రిట్టర్స్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00	కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	ఆనందోబ్రహ్మ రిపీట్
01:15	డిజె రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు రిపీట్
03:00	తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30	ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30	ఎక్స్‌ప్రెస్ రాజా
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి	
07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	పోవే..పోరా
09:00	పటాస్
09:30	మైకేల్ మదన్ కామరాజు
09:45	ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00	ఆనందోబ్రహ్మ
10:15	డిజె
10:30	తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00	పటాస్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: **మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: **మాట్నీ: ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: **ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: **ఫస్ట్ షో: రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో** గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రిప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) –** ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) –** జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్ –** పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి –** స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా (Star maa) — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని (GEMINI) — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. హరిత పందిళ్లలో చామంతుల విరులు - సిరులందుకుంటున్న రైతు
2. చేపల చెరువుల్లో ఎరువుల యాజమాన్యం
3. అంటు మొక్కల ఎంపిక, నాటడంలో మెలకువలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

ఈటీవీ తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. మిశ్రమ సేద్యంలో నిర్మల్ రైతులు లాభాలకు మార్గమంటున్న సాగుదారులు
2. రాజధానిలో విస్తరిస్తోన్న ఇంటి పంట పైకప్పు సేద్యం లాభదాయకమంటున్న రైతులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

గొర్రెల్లో కాలిపుండు వ్యాధి



ప్రస్తుతం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఈ అంటువ్యాధి అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతోంది. కాలిపుండు వ్యాధి గొర్రెల పెంపకందార్లకు తీరని ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని సదాశివనగర్ మండల పశువైద్యాధికారిణి గీతమాలిక తెలిపారు.

వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా కురిసి, నేలలు చిత్తడిగా తయారై, ఆ నేలల మీద మందలు తిరిగినప్పుడు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. పచ్చిక బయళ్లలో మురుగునీటి సౌకర్యం సరిగా లేక నీరు నిలిచినప్పుడు, ఈ వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. గిట్టలు వంకర తిరిగి ఉన్నప్పుడు ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. వ్యాధి సోకిన గొర్రెల ద్వారా వ్యాధి ఇతర గొర్రెలకు వ్యాప్తి చెందుతుంది. వాతావరణంలో తేమ అధికంగా ఉండి, గిట్టలకు దెబ్బలు తాకినప్పుడు వ్యాధి త్వరగా వ్యాప్తి చెందుతుంది.

వ్యాధి లక్షణాలు: ★ ముందుగా మందలోని కొన్ని గొర్రెలు ఒకటి లేదా రెండు కాళ్లు కుంటుతూ నడుస్తాయి.

★ గొర్రెల గిట్టల మధ్యభాగం ఎర్రగా కందుతుంది.

★ వ్యాధి సోకిన గొర్రె ముడికాళ్ల మీద గెంతుతుంది.

★ గొర్రెలు మేత సరిగా మేయవు. బరువు తగ్గుతాయి.

★ ఎర్రగా కందిన భాగం ఉబ్బి, చీము పట్టి నల్లగా కమిలిపోతుంది.

★ ఈ భాగంపై తొడుగు ఏర్పడి, అదే క్రమేణా ఊడిపోయి, చెడువాసన వస్తుంది.

★ వ్యాధి తీవ్రంగా ఉంటే గిట్టలు కూడా ఊడిపోయే ప్రమాదం ఉంది.

చికిత్స: ★ వంకరగా తిరిగి ఉన్న గిట్టలను హూఫ్‌కట్టర్ తో గాని స్కాల్‌పేల్‌తో గాని ట్రిమ్మింగ్ చేయాలి. ట్రిమ్మింగ్ చేసే ముందు పరికరాలను యాంటీసెప్టిక్ ద్రావణంతో శుభ్రపరచాలి.

★ వ్యాధి సోకిన గిట్టలను 8 శాతం మైలుతుత్తం ద్రావణంలో గాని 10 శాతం జింకు సల్ఫేట్ ద్రావణంలో గాని 5 శాతం ఫార్మలిన్ ద్రావణంలో రోజుకు రెండుసార్లు కడిగి ఫురోసిన్ లేదా నెబాసల్ఫ్ ఆయింటుమెంట్ రాయాలి.

★ బాగా చెడిపోయిన గిట్టలను 5 శాతం ఫార్మాలిన్ ద్రావణంలో గానీ గంటసేపు ఉంచితే వ్యాధి త్వరగా నయమవుతుంది.

★ వైద్యం చేయించే గొర్రెలను మందతో పాటు పంపకుండా, సిమెంటు కాంక్రీటు నేల మీద కనీసం రెండు గంటల పాటు ఉంచి తదుపరి శుభ్రమైన పచ్చిక బయళ్లల్లో మేపాలి.

★ పశువైద్యుని సలహా మేరకు పెన్సిలిన్ వంటి యాంటి బయోటిక్ మందులు వాడాలి.

నివారణ చర్యలు ★ వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేసి, ఆరోగ్యవంతమైన గొర్రెలకు ఈ వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తపడాలి.

★ మందను చిత్తడి నేలలో, నీరు నిలిచే ప్రదేశాలలో నిలుపకుండా ఎత్తయిన పొడి ప్రదేశాలలో నిలపాలి.

★ వ్యాధి సోకిన గొర్రెలు మేసిన ప్రదేశాలలో ఆరోగ్యవంతమైన మందను మేపకూడదు.

★ వర్షాకాలంలో మందను 10 శాతం జింకుసల్ఫేట్ లేదా 4-8 శాతం కాపర్‌సల్ఫేట్ లేదా 5 శాతం ఫార్మాలిన్ ద్రావణం కలిగిన ఫుట్‌బాత్‌ల ద్వారా నడిపించాలి.

★ గొర్రెల కాపరి వ్యాధిగ్రస్తమైన గొర్రెలకు డ్రెస్సింగ్ చేసిన తదుపరి పరికరాలను, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇతర గొర్రెలకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తపడాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్ (కామారెడ్డి జిల్లా)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు

కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. మొక్క మొలకెత్తిన 10-40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది. దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి. ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి. కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి. లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు. కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

చేపట్టాల్సిన సస్యరక్షణ: ★ పంట కాలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి.

★ పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



కస్టమ్ మిల్లింగ్‌కు సంబంధించిన బియ్యాన్ని గడువులోగా ఇవ్వాల్సిందే.. లేదంటే చర్యలు తప్పవు.. బకాయి ఉన్న మిల్లర్ల ఆస్తులు జప్తు చేస్తామని పౌర సరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రకటించడంతో మిల్లర్లలో అలజడి మొదలైంది. భారత ఆహార సంస్థకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ సకాలంలో బియ్యాన్ని అప్పగిస్తే బకాయిల సొమ్ము విడుదల చేస్తుంది. రైతులకు సమకూర్చిన సొమ్ముపై ప్రభుత్వానికి వడ్డీ భారం తగ్గుతుందని భావించిన రాష్ట్ర కమిషనర్ సకాలంలో సీఎంఆర్ సేకరణకు ఉపక్రమించారు. గతంలో కొందరు మిల్లర్లు పౌర సరఫరాల సరఫరా చేసిన ధాన్యాన్ని చూపి బ్యాంకుల్లో రుణాలు పొందడం, బియ్యం ఆడించి విక్రయించుకుని లబ్ధిపొందడం చేశారు. 2013 నుంచి 2015 మధ్య కాలంలో కొందరు మిల్లర్లు రూ. 8.95 కోట్ల విలువైన బియ్యం ఎగవేశారు. 2016-16లోనూ కొందరు 1217.922 మెట్రిక్ టన్నులు వరకు బియ్యం ప్రభుత్వానికి బకాయి ఉన్నారు. కమిషనర్ ప్రకటనతో ఎగవేతదారులు, తాపీగా బియ్యాన్ని ఇద్దాంలే అనుకునే వారి పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా మారింది. జిల్లా అధికారులు నోటీసుల జారీతో పాటు ఆస్తుల జప్తునకు చర్యలు వేగవంతం చేశారు.

- మొండి బకాయిలు రూ.8.95 కోట్లు
- ఆస్తుల జప్తునకు అధికారుల నిర్ణయం
- ఈ ఏడాది సీఎంఆర్ సేకరణకు వారం రోజులే గడువు
- ఇప్పటి వరకు 77.06 శాతం సేకరణ

మణికంఠ రైసుమిల్లుకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు అతికించిన తుది నోటీసు

బంగారు బాతు

● కస్టమ్స్ బియ్యాన్ని మింగుతున్న మిల్లర్లు
● అధికారుల చర్యలతో వణుకు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఈ ఏడాది యాసంగి(రబీ)లో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడంతో దిగుబడి బాగానే వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు వనపర్తి, నాగర్‌కర్నూల్ నుంచి జిల్లాకు వచ్చిన ధాన్యాన్ని కూడా మహబూబ్‌నగర్‌లో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ధాన్యం 32136.595 మెట్రిక్ టన్నులు, వనపర్తి జిల్లా నుంచి వచ్చిన ధాన్యం 20201.508 మెట్రిక్ టన్నులు, నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి 19135.066 మెట్రిక్ టన్నుల ధాన్యం కలిపి మొత్తం 71473.169 మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో మూడు జిల్లాల్లోని రైతుల నుంచి సేకరించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విధానంలో సేకరించిన ధాన్యం మిల్లింగ్ బాధ్యతలను జిల్లాలో ఎంపిక చేసిన 33 బాయిల్డ్ రైసుమిల్లులకు అప్పగించారు.

ఇప్పటి వరకు మిల్లర్లు అందించిన సీఎంఆర్ : రైతులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు చేపట్టిన ధాన్యం సేకరణ ప్రక్రియను రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఈ ఏడాది విజయంతంగా పూర్తి చేసింది. సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు అదే తరహాలో కేటాయించింది. రైసుమిల్లర్లు ధాన్యం తీసుకున్న 45 రోజుల్లోనే సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పేరుతో తీసుకున్న ధాన్యంలో 68 శాతం బియ్యం రూపంలో అందించాలి. ఈ విధానంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిబంధనల మేరకు 48601.755 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు పౌర సరఫరాల శాఖకు అప్పగించాల్సి ఉంది. యాసంగిలో సేకరించిన ధాన్యానికి సంబంధించి సీఎంఆర్‌ను ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కమిషనర్ సీవీ ఆనంద్ గడువు విధించారు. మిల్లింగ్ గడువు మరో వారం రోజులు ఉండగా.. ఇప్పటి వరకు 77.06 శాతం సీఎంఆర్ సేకరణ పూర్తయ్యింది. అంటే 37470.610 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే పౌర సరఫరాల శాఖ ద్వారా ఎఫ్‌సీఐ గోదాములకు చేరింది. ఇంకా 11131.145 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని మిల్లర్లు అందించాల్సి ఉంది. ఈ లెక్కన గడువు ప్రకారం సీఎంఆర్ వందశాతం పూర్తి కావాలంటే రోజుకు 1590.163 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు అందించాల్సి ఉంది.



జిల్లా కేంద్రంలోని ఓ మిల్లుల్లో ధాన్యం, బియ్యం నిల్వలు పరిశీలిస్తున్న డీసీఎస్‌వో శారదా ప్రియదర్శిని, అధికారులు

అడ్డదారుల్లో అమ్ముకున్న బియ్యం విలువ రూ.8.95 కోట్లు

సీఎంఆర్ విధానం కింద ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు ఇచ్చి బియ్యంగా మార్పించి ప్రజా పంపిణీ చౌక దుకాణాల ద్వారా ఆహారభద్రత కార్డుదారులకు పంపిణీ చేస్తుంది. 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి 2014-15 వరకు సుమారు రూ. 8.95 కోట్ల విలువ చేసే బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వకుండా ఎగనామం పెట్టారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ పేరుతో ధాన్యం తీసుకుని.. వాటి ద్వారా వచ్చిన బియ్యాన్ని మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించి అధిక లాభాలు గడించారు. అడ్డదారుల్లో అమ్ముకున్న బియ్యం విలువకు సమానంగా తిరిగి డబ్బులు రాబట్టేందుకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆస్తుల జప్తుకు శ్రీకారం చుట్టారు.

2015-16లో బకాయి బియ్యం 1217.922 మెట్రిక్ టన్నులు

స్వలాభం కోసమే సీఎంఆర్ అందించడంలో కొందరు రైసు మిల్లర్లు ఆలస్యం చేస్తున్నారు. కొందరు ఈ బియ్యాన్ని ఇతర వ్యాపార అవసరాలకు వాడుకుంటున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2015-16కు గాను కోదండాపూర్ మణికంఠ ఆగ్రోటెక్, కల్వకుర్తి శ్రీసాయి పీబీఐ, కడ్తాల్ వరలక్ష్మి పీబీఆర్‌ఎం ప్రైవేట్ లిమిటెడ్ మూడు రైస్ మిల్లులకు గాను మొత్తం 3359.037 ధాన్యం కేటాయించగా.. సీఎంఆర్ కింద 68 శాతం అంటే 2284.145 మెట్రిక్ టన్నుల బియ్యం తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి. కేవలం రారైస్ 970.735 మెట్రిక్ టన్నులు, బాయిల్డ్ రైస్ 81.000 మెట్రిక్ టన్నులు మాత్రమే అప్పగించారు. ఇంకా 1217.922 మెట్రిక్ టన్నులు బకాయి ఉంది. ఈ రైసు మిల్లులకు అనేక పర్యాయాలు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ ఏడాది మార్చిలో ఆస్తులు జప్తు చేస్తామని తుది నోటీసులు ఇవ్వడంతో కోదండాపూర్ మణికంఠ ఆగ్రోటెక్ రైసుమిల్లు యాజమాన్యం 4 ఏసీకేలు అంటే 108 మెట్రిక్ టన్నులు తిరిగి ఇచ్చారు.

జిల్లాలో ధాన్యం ఇవ్వని రైసుమిల్లులు ఇవే..

సీజన్	ఏడాది	రైసుమిల్లు	కేటాయించిన ధాన్యం (మెట్రిక్ టన్నుల్లో)	తిరిగి ఇచ్చిన ధాన్యం (మెట్రిక్ టన్నుల్లో)	ఇంకా ఇవ్వాల్సింది (మెట్రిక్ టన్నుల్లో)	ధాన్యం విలువ
రబీ	2013-14	పెరుమాళ్ల ఇండస్ట్రీస్, జడ్చర్ల	2,572	1232	1339	రూ. 2,54,87,273
రబీ	2013-14	మహేష్ ఇండస్ట్రీస్, ఆమనగల్	264	79	185	రూ. 32,47,648
ఖరీఫ్	2014-15	భాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్, జడ్చర్ల	732	40	692	రూ. 1,22,78,586
రబీ	2014-15	వెంకటదత్త పీబీఆర్‌ఎం, షాద్‌నగర్	2,841	1,826	1,014	రూ. 1,78,85,435
		వెంకటనరసింహ స్వామి ఇండస్ట్రీస్, కల్వకుర్తి	2,859	1,121	1,738	రూ. 3,06,39,144

అవకాశాన్ని వినియోగించుకోలే..



సీఎంఆర్ కింద 2013-14, 2014-15లో మిల్లులకు కేటాయించిన ధాన్యానికి తిరిగి బియ్యం అప్పగించని మిల్లులకు అనేక పర్యాయాలు నోటీసులు ఇచ్చాం. ఇచ్చిన అవకాశం వినియోగించుకోలేదు. గత్యంతరం లేని సందర్భంలో ఆస్తుల జప్తునకు పూనుకోవాల్సి వచ్చింది. 2015-16లో బియ్యం బకాయి ఉన్న మిల్లులకు నోటీసులు ఇచ్చాం. కొందరు మాత్రమే స్పందించారు. మిగిలిన వాటిపై కూడా రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం. 2016-17 సీఎంఆర్ సేకరణ 77.06 శాతం పూర్తయ్యింది. ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తాం. ఇప్పటికే జేసీ ఆదేశాల మేరకు మిల్లులపై విస్తృతస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేశాం. గడవు ముగిస్తే ఆయా మిల్లుల్లో నిల్వఉన్న ధాన్యం ఇతర మిల్లులకు తరలించి మిల్లింగ్ చేయిస్తాం. దీనికి సంబంధించి రవాణా, ఇతర ఖర్చులన్నీ మొదట ధాన్యం కేటాయించిన మిల్లుల నుంచే వసూలు చేస్తాం.

- భిక్షపతి, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు, మహబూబ్‌నగర్

టీఎస్ రెడ్‌కో డీఎంల బాధ్యతల స్వీకరణ

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్‌కో) మేనేజర్లుగా టి.వేణుగోపాల్, జె.సురేశ్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల జిల్లాలకు టి.వేణుగోపాల్, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాలకు సురేశ్‌బాబు మేనేజర్లుగా నియమితులయ్యారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా డీఎంగా పనిచేస్తున్న మాణిక్యం వికారాబాద్, సంగారెడ్డి జిల్లా మేనేజరుగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం నాలుగు జిల్లాలు ఏర్పడంతో రెండు జిల్లాలకు ఒకరిని నియమించారు. వారిద్దరు కూడా విద్యుత్తు శాఖ నుంచి డిప్యుటేషన్‌పై వచ్చారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఆఫ్‌గ్రిడ్, ఆన్‌గ్రిడ్ సోలారు పవర్‌ప్రాజెక్టు అభివృద్ధికి, గోబర్ గ్యాస్ విస్తరణకు కృషిచేస్తానని అన్నారు. సురేశ్‌బాబు మాట్లాడుతూ.. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో త్వరలో టీఎస్ రెడ్‌కో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, రెండు జిల్లాలకు సేవలు అందిస్తామని అన్నారు. ఈ మేరకు రెడ్‌కో జీఎం సుధాకర్‌రావుకు ప్రతిపాదనలు పంపించినట్లు పేర్కొన్నారు.



పాత డీఎం మాణిక్యం నుంచి బాధ్యతలు చేపడుతున్న వేణుగోపాల్, సురేశ్‌బాబు

కామన్ సివిల్ కోడ్ ఆలోచనను విరమించుకోవాలి

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : ముస్లిం పర్సనల్ లాలో కామన్ సివిల్‌కోడ్ తేవాలన్న ఆలోచనను విరమించుకోవాలని ఆల్‌పార్టీ మైనారిటీ ఐకాస కన్వీనర్ మొహసిన్‌ఖాన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తలాక్ అనేది ఇస్లాంలో పూర్తి విరుద్ధమని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో దీనిని మూడు నెలల పాటు మూడు సార్లు మనస్సు మార్చుకునేలా ప్రయత్నించాలని.. ఆఖరుకు తలాక్ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముసిం పర్సనల్ లాలో ఇతరులు జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యంపై గొడ్డలిపెట్టు అని అన్నారు. కార్యక్రమంలో నాయకులుతఖీ హుస్సేన్, మిర్జా ఖుద్దూస్ బేగ్, హాఫెజ్ ఇద్రీస్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల నిర్వహణలో విఫలం : ఏబీవీపీ

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పోటీ పరీక్షల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ఏబీవీపీ నాయకులు విమర్శించారు. గురుకులాల పోస్టుల భర్తీ నిమిత్తం టీజీటీ, పీజీటీ ప్రధాన పరీక్షను నిర్వహించి దానిని రద్దుచేయటాన్ని నిరసిస్తూ బుధవారం మహబూబ్‌నగర్‌లో టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ ఘంటా చక్రపాణి దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు రాము మాట్లాడుతూ నిరుద్యోగుల పాలిట రాష్ట్ర ప్రభుత్వం శాపంగా మారిందని విమర్శించారు. ఘంటా చక్రపాణి అనాలోచిత నిర్ణయాల కారణంగా పోటీ పరీక్షల ప్రకటనలను రద్దు చేస్తున్నారని ఆరోపించారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువతను రోడ్డున పడేస్తున్నారని వాపోయారు. ఘంటా చక్రపాణి జారీ చేసిన ఉద్యోగ భర్తీ ప్రక్రియ ఒక్కటికూడ సాఫీగా సాగలేదని అన్నారు. బంగారు తెలంగాణలో మన ఉద్యోగాలు మనకే దక్కుతాయని కలలుగన్న యువత ఆశలు అడియాసలు అయ్యేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఘంటా చక్రపాణిని టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, మహేశ్, సుదర్శన్, గుణదీప్, నవీన్, రవి, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నాగర్‌దొడ్డి నిర్వాసితులకు త్వరలోనే పరిహారం

జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ



ధరూర్ : నిర్వాసితుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ధరూర్, న్యూస్‌టుడే : నాగర్‌దొడ్డి నిర్వాసితులకు త్వరలోనే పరిహారం అందుతుందని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నాగర్‌దొడ్డి గ్రామాన్ని సందర్శించి పరిహారం కోసం గుర్తించిన ఇళ్లను స్వయంగా పరిశీలించారు. ఇప్పటికే పరిహారం అందించేందుకు డీఎన్ నోటిఫికేషన్ వేయడం జరిగిందని.. మొదటి దశలో 208, రెండోదశలో 94 ఇళ్లకు పరిహారం అందించడానికి ప్రకటన వేయడం జరిగిందని.. ఏవైనా అభ్యంతరాలుంటే తెలియచేయాలని నిర్వాసితులకు సూచించారు. నలుగురు వ్యక్తులు మాత్రమే అభ్యంతరం తెలిపి కలెక్టర్‌కు రాతపూర్వకంగా అందజేశారు. మిగతావారు పరిహారం త్వరగా అందించే ఏర్పాటుచేయాలని కలెక్టర్‌ను కోరారు. పరిహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని త్వరలోనే అందుతుందని వివరించారు. బీసీ, ఎస్సీకాలనీల్లో కలెక్టర్ స్వయంగా తిరిగి పరిశీలించారు. అలాగే పునరావాస కేంద్రం విషయం కూడా త్వరగా తేల్చాలని వైస్ ఎంపీపీ వెంకట్రామరెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట భూసేకరణ కార్యాలయ డీటీ శ్రీనివాసులు, కలెక్టరేట్ అధికారి భూపాల్ రెడ్డి, తహశీల్దార్ సుబ్రమణ్యం, ఆర్ఐ వెంకటేశ్వరరెడ్డి తదితరులున్నారు.

స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

ధరూర్ : పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఈర్లబండలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు చేస్తున్న సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని 40 చిన్న గ్రామాలను మొదటిదశలో ఎంపిక చేశామని.. స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్వే చేయడంతో పాటు పనులు ప్రారంభించి పూర్తి చేయించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయితే 80 శాతం స్వచ్ఛగ్రామంగా మారినట్లేనని వివరించారు. ఈర్లబండతో పాటు వెంకటాపురం, గంగన్పల్లి గ్రామాల్లోనూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటి ఆవరణలో ఒక మొక్క నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని.. దీంతో భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి అందుతుందని వివరించారు. చిన్నారులను వ్యవసాయ పనులకు కాకుండా బడికి పంపించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో నర్సిములు ఇతర అధికారులున్నారు.

విద్యావలంటీరుపై వేటు : మండల పరిధిలోని ఈర్లబండ ప్రాథమిక పాఠశాలలో విధులకు హాజరుకాని విద్యావలంటీరును సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీచేశారు. బుధవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించారు. విద్యావలంటీరు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు రాకపోవడంపై ఆగ్రహించిన కలెక్టర్ చర్యలకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యావలంటీరు రఘునాథ్‌రెడ్డిపై చర్యలు తీసుకోనున్నట్లు డీఈవో వేణుగోపాల్ తెలిపారు.

ఈతవనాల పెంపకంతో గీతకార్మికులకు ఉపాధి

తప్పెట్లమొరుసు(గట్టు) : జిల్లాలో ఈతవనాల పెంపకంతో గీతకార్మికులకు జీవనోపాధి లభిస్తోందని.. గుట్టలు, పొలంగెట్లు, ప్రభుత్వ స్థలాల్లో ఈతమొక్కలు విరివిగా నాటాలని కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ సూచించారు. బుధవారం మండల పరిధిలోని తప్పెట్లమొరుసులో ఏర్పాటుచేసిన హరితహారంలో ఆయన పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. గీత కార్మికుల కులవృత్తి కల్లుగీత నానాటికి పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈతచెట్లను నరికి పొలాలుగా మార్చుకుంటున్నారని.. అందుకే స్వచ్ఛమైన కల్లు లభించడం లేదన్నారు. అందుకే గట్టులో 10 ఎకరాల్లో 13 వేల ఈతమొక్కలు ఈరోజు నాటించడానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఎస్పీ విజయకుమార్ మాట్లాడుతూ.. గట్టు విద్యలో వెనుకబడి ఉన్నందున ఇక్కడ విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడానికి అందరం కృషి చేయాలని కోరారు. బడిబయటి పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తీసుకుని ముందుకుసాగాలని సూచించారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ.. వర్షాలు లేక మండలం ఎడారిగా మారిందని.. అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి వర్షపాతాన్ని పెంచడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి బొజ్జమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ప్రభావతి, గౌడసంఘం నేతలు వెంకటస్వామిగౌడ్, విజయగౌడ్, కృష్ణయ్యగౌడ్, వెంకటన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గట్టు : మాట్లాడుతున్న ఎస్పీ విజయకుమార్

25న డీటీఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం

మల్దకల్, న్యూస్‌టుడే : డీటీఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం ఈనెల 25న గద్వాల వాల్మీకి భవనంలో ఉదయం 10.00 గంటలకు ఏర్పాటు చేసినట్లు డీటీఎఫ్ శాఖ జిల్లా అధ్యక్షుడు హరిబాబు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నిక, భవిష్యత్తు ప్రణాళిక, విద్య, ఉపాధ్యాయరంగ సమస్యలు మొదలైన అంశాలపై చర్చ ఉంటుందన్నారు. జిల్లా, మండల బాధ్యులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు



పీహెచ్‌సీలో పరికరాలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

మల్దకల్, న్యూస్‌టుడే : సమయపాలన పాటించకపోతే ఎంతటి వారికైనా వేటు తప్పదని జిల్లా వైద్యాధికారి మల్లికార్జునప్ప హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి వైద్యాధికారి స్వప్నారెడ్డి, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. త్వరలో పీహెచ్‌సీలో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. 12 గంటల ఆసుపత్రులను 24 గంటల ఆసుపత్రులుగా మార్చడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఆసుపత్రుల్లో వసతుల మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ప్రభుత్వం నుంచి నిధుల విడుదలకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా గ్రామీణులకు అవగాహన కల్పించి కేసీఆర్ కిట్లను అందజేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పరికరాలు, ల్యాబ్, శస్త్రచికిత్సల గదిని పరిశీలించారు. రుబెల్లా టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం హాజరుపట్టికతో పాటు వివిధ దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలి

గట్టు, న్యూస్‌టుడే : మండలంలో హరితహారం లక్ష్యం చేరుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం హరితహారం కార్యక్రమంపై సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని గ్రామాల వారీగా వివరాలను సంబంధిత సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా సిబ్బందిదేనని సూచించారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలన్నారు. నాటిన మొక్కలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు కూలీలకు చెల్లించాలని, అప్పుడే పథకంపై నమ్మకం కలిగి రైతులు, కూలీలు పనులకు ముందుకు వస్తారని తెలిపారు. మండల ప్రత్యేకాధికారి రాజన్న, ఈవోఆర్డీ రామ్మోహన్‌రావు, ఏపీవో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద విద్యుత్తు కార్మికుల జిల్లా కార్యవర్గం

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో తెలంగాణ విద్యుత్తు ఒప్పంద కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరుమాల రాజు, ప్రధానకార్యదర్శిగా రఫీ, ఉపాధ్యక్షులుగా రాఘవేంద్రరావు, సతీశ్‌కుమార్, శివప్రసాద్, మహబూబ్‌పాషా, వర్కింగ్ అధ్యక్షుడిగా అనంతరెడ్డి, ఇతర సభ్యులుగా సుధాకర్, కుమార్, చిన్న నర్సిములు, సుజిత్‌కుమార్, భీమయ్య తదితరులను ఎన్నికయ్యారు.

పత్తిపంటను పరిశీలించిన జిల్లా అధికారులు

అమరవాయి(మల్దకల్), న్యూస్‌టుడే : జిల్లాలో పత్తిపంటకు గులాబీరంగు పురుగు ఆశించి పూత, పిందె నాశనం చేస్తోందని.. దీంతో పూర్తిగా దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని జిల్లా వ్యవసాయాధికారి గోవిందునాయక్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని పెద్దపల్లె, బూడిదపాడు, అమరవాయి తదితర గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించి పత్తి పంటను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తికి గులాబీరంగు పురుగు ఆశించిందని.. నివారణకు లీటరు వేపనూనెను 200 లీటర్ల నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలని సూచించారు. 65 నుంచి 70 రోజుల పైరుకు రెండోసారి పిచికారి చేయాలన్నారు. పురుగు ఉధృతిని గుర్తించి నివారించడానికి 300 ఎంఎల్ ప్రొఫినోపాస్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఎకరాకు 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలను 4 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలని.. ఒక్కో బుట్టలో 8 నుంచి 10 గులాబీరంగు సీతాకోకచిలుకలు పడే విధంగ ఏర్పాటు చేసుకుంటే పత్తి పంటకు ఆశించిన గులాబీరంగు పురుగు నివారణ తగ్గి పంట దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు రైతులకు వివరించారు. ఆయనవెంట సహాయ సంచాలకులు అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏవో శ్రీలత, సహాయ అధికారులు జయప్రకాశ్ పాల్గొన్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారులు

సాగునీటిపై ముఖ్యమంత్రి స్పందించాలి : డీకే అరుణ



ర్యాలంపాడు జలాశయం వద్ద ఎమ్మెల్యే, ఇతర నేతలు

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం, అధికారుల అనాలోచిత నిర్ణయాలతో జూరాలలో ఉన్న కొద్దిపాటి నీటిని పలు ఎత్తిపోతల పథకాలకు మళ్లించడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. బుధవారం నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నీటిని నింపిన ధరూర్ మండలంలోని ర్యాలంపాడు, గుడ్డెందొడ్డి జలాశయాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. కర్ణాటక ప్రభుత్వంతో ముఖ్యమంత్రి మాట్లాడి నీటి విడుదలకు కృషి చేయాలన్నారు. కర్ణాటక రిజర్వాయర్ల నుంచి నీటి విడుదల జూరాలకు లేకపోవడంతో భవిష్యత్తులో తాగునీటికి సైతం ఇబ్బందులు పడాల్సి వస్తోందని.. ఇటు ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతుందని వివరించారు. కేవలం కర్ణాటక ప్రభుత్వానికి లేఖ రాసి చేతులు దులుపుకుంటే సరిపోదని.. నీటి వాటా కోసం పోరాడాలన్నారు. ఆమెవెంట జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, నేతలు సంజీవులు, రాంచంద్రారెడ్డి, రఘు తదితరులున్నారు.

4,081 గొర్రెల యూనిట్లు పంపిణీ

అలంపూర్ పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో బుధవారం నాటికి 4,081 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని జిల్లా సహాయ సంచాలకుడు డా. వరదరాజులు తెలిపారు. 20 గొర్రెలు, ఒక పొట్టేలు ప్రకారం అందజేశామన్నారు. కొందరు తమ ఇళ్ల వద్ద వసతులు లేక చుట్టు పక్కల గ్రామాల్లో మేపు కోసం తరలించారని చెప్పారు. జిల్లాలో వివిధ మండలాలకు గద్వాల 6, ధరూర్ మండలం గార్లపాడుకు 24, అలంపూర్ మండలం బుక్కాపురంనకు 13, ఇటిక్యాల మండలం కొండేరు 3, వేముల 25, ఉండవెల్లి మండలం తక్కశీలకు 12 రాయితీ యూనిట్ల గొర్రెలు బుధవారం ఒక్కరోజు మొత్తం 83 యూనిట్లు పంపిణీ చేశామని చెప్పారు.

అవనిగడ్డ, హైద్రాబాద్ ఫ్యాకల్టీచే
SGT 5వ బ్యాచ్ 27·08·17 @9 am
శ్రీపాలమూరు
9490004450, 9885373130 ACADEMY

VRO, కానిస్టేబుల్స్ & ఫారెస్ట్ ఆఫీసర్స్
బిక్షపతి, శివరాజ్, సతీష్, రవికుమార్ గార్లచే
ఫ్రీ డెమో 27-08-2017 @10AM
మన TV సీనియర్ ఫ్యాకల్టీ గారిచే అర్థమెటిక్ & రీజనింగ్ స్పెషల్ బ్యాచ్
ఉదయం బ్యాచ్ 9AM సాయంత్రం బ్యాచ్ 4.30 PM
అక్షర అకాడమి C/o భగత్‌సింగ్ విగ్రహం దగ్గర, న్యూటౌన్, MBNR
9652486897, 8096957115

DSC (SGT) & SA Social
(2 రాష్ట్రాలలో బోధించే అతి సీనియర్ ఫ్యాకల్టీచే బోధన)
ఇంగ్లీష్: ప్రసాద్‌రెడ్డి, రవికుమార్, తెలుగు: మల్లిఖార్జున్, ట్రైమెథడ్స్: దుర్గప్రసాద్ (King), మ్యాథ్స్: అప్పలనాయుడు, సతీష్, అలీ
G.K బిక్షపతి & అక్షర టీం గార్ల ఆధ్వర్యంలో
ఫ్రీ డెమో 27-08-2017 10@AM
జాబ్ గ్యారంటీ బ్యాచ్ టైం 8AM to 10PM
ప్రతి రోజు పరీక్షలు నిర్వహించబడును
అక్షర అకాడమి C/o భగత్‌సింగ్ విగ్రహం దగ్గర, న్యూటౌన్, MBNR
9652486897, 8096957115

ఫారెస్ట్ ఆఫీసర్స్
VRO CONSTABLES
ఉదయం 6వ బ్యాచ్ | సాయంత్రం 2వ బ్యాచ్
@ 9 am MBNR & వనపర్తిలలో @ 5 pm
మొదటి 50 మందికి ఫీజులో 50% రాయితీ
AFTER NOON బ్యాచ్ కోసం @ 2 pm 26·08·17
By ప్రశాంత్‌రెడ్డి Tv 9 & Tv 1 చానల్ విశ్లేషకులు అర్థమెటిక్ & రీజనింగ్ ఫ్యాకల్టీ (హైద్రాబాద్)
DEMO
శ్రీపాలమూరు
9490004450, 9885373130 ACADEMY
ఆపిల్ హాస్పిటల్ బిల్డింగ్, కొత్త బస్టాండ్ వెనుక, వనపర్తి